వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
ఆదివారం 11, డిసెంబర్, 2022 16 పేజీలు



## నగరంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన పోలీస్ కమిషనర్


వరంగల్ పోలీస్ కమిషనర్ ఏ.వి.రంగనాథ్

# పంచాయతీలకు ఊరట




2 లో..

- 15వ ఆర్థిక సంఘం నిధుల విడుదల
- నేరుగా పంచాయతీ ఖాతాల్లోకే కేంద్రం నిధులు
- నేరుగా జమచేయడంతో హర్షం వ్యక్తం చేస్తున్న సర్పంచ్‌లు

ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్:

గత ఎనిమిది నెలలుగా పంచాయతీలు నిధుల లేమితో కొట్టుమిట్టాడుతున్నాయి. గ్రామాల్లో ఏ అభివృద్ధి పనైనా డబ్బులతో కూడుకుని ఉంటుంది. సర్పంచ్‌లు అప్పులు తెచ్చి మరీ నిర్వహిస్తున్న సందర్భంలో కేంద్రం 15వ ఆర్థిక సంఘం మొదటి విడత నిధులను ప్రయోగాత్మకంగా పంచాయితీలు కొత్తగా తీసిన ఖాతాలలో నేరుగా జమ చేసింది. ఈ నిర్ణయంతో పంచాయితీలకు కొంత ఊరట లభించింది. ఈ నిధులు సక్రమంగా వినియోగిస్తే త్వరలోనే మిగతావి కూడా విడుదల కానున్నాయి. ఏప్రిల్ నెల నుండి జమ కాలేదు....

# దోమలతో జాగ్రత్త



2 లో..

- జ్వరాల బారిన పడుతున్న ప్రజలు
- మందులు పిచికారీ చేసినా అదుపులోకి రాని వైనం

వైద్యవిభాగం, ప్రభాతవార్త : గ్రామాల్లో రోజు రోజుకూ దోమల బెడద తీవ్రమవుతుంది. దోమ కాటుకు జనం జ్వరాల బారిన పడుతున్నారు. ఒక వైపు గ్రామపంచాయతీ సిబ్బంది, మరో వైపు వైద్య సిబ్బంది, దోమల నివారణ చర్యలు చేపడుతున్నప్పటికీ పరిస్థితి అదుపులోకి రావడం లేదు. సాయంత్రం కాగానే ఎక్కడ పడితే అక్కడ దోమలు ముసురుతున్నాయి. ఉదయం 8-9 గంటల వరకు మనుషుల చుట్టూ తిరుగుతూ కుడుతు న్నాయి.

## ఉపాధ్యాయులను నియమించాలని విద్యార్థుల ఆందోళన



16లో..

- మల్లారంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల రాస్తారోకో
- గంటపాటు స్థంభించిన రవాణా సేవలు
- ఎస్ఐ సత్యనారాయణ హమీతో ఆందోళన విరమించిన విద్యార్థులు

## కోటగుళ్లలో న్యూజిలాండ్ దేశస్థుల సందడి..



16లో..

## చెన్నారావుపేటలో గుట్టు చప్పుడుగా సాగుతున్న భూదందా



8లో..

# ఆధ్యాంతం .. ఆహ్లాదం .. పర్ణశాల క్షేత్రదర్శనం

- సీతారాములు నడయాడిన ప్రదేశం పర్ణశాల
- భక్తులకు కళ్ళకు కట్టే చారిత్రక ఆనవాళ్ళు ఎన్నో..
- గౌతమీనదీ తీరంలో పంచవటి క్షేత్రం
- ఈ 23 నుండి ప్రారంభమవుతున్న వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలు







**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :** భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానానికి అనుసంధానికి 35 కిలో మీటర్ల దూరంలో పర్ణశాల పుణ్యక్షేత్రం ఉంది. దుమ్ముగూడెం మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఈ పర్ణశాల పుణ్యక్షేత్రంలో ఉన్న శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవాలయానికి నిత్యం అనేకమంది భక్తులు స్వామి వారి దర్శనానికి వచ్చి వెళ్తుంటారు. అటువంటి పుణ్యక్షేత్రం దర్శనం భక్తులకు ఆధ్యంతం .. ఆహ్లాదకరంగా ఉండి మరోసారి పుణ్యక్షేత్రం దర్శనానికి రావాలనే కోరిక భక్తుల్లో కలుగుతుంది. పురాణాల్లో చెప్పిన విధంగా శ్రీరామచంద్రుడు తండ్రికి ఇచ్చిన



మాటకు కట్టుబడి 14 సంవత్సరాల అరణ్యవాస సమయంలో చివరి రెండు సంవత్సరాల 5 మాసాలు ఈ పర్ణశాల క్షేత్రం వద్ద గడిపినట్లు పురాణాలు చెపుతున్నాయి. శ్రీరామచంద్రుడు అగస్యముని ఆశ్రమానికి వెళ్ళి అరణ్యవాసంలోని చివరిమూడు సంవత్సరాలు గడుపుటకు సరైన ప్రదేశాన్ని ఎంపిక చేయాల్సిందిగా అభ్యర్థించాడు. అప్పుడు అగస్యముని రాముడితో గౌతమీనది దక్షిణవైపు ప్రవహిస్తున్న ఉన్న ప్రాంతం గౌతమీనది తీరాన ఐదు మర్రిచెట్టు వృక్షాలు కలిసి ఉన్న ప్రాంతాన్ని గుర్తించి అరణ్యవాసాన్ని పూర్తి చేయాల్సిందిగా ఆదేశిస్తాడు. ముని ఆదేశంతో సీతారాముల వారు గౌతమీనది తీరంవైపు వెళ్తూ ఐదు మర్రిచెట్లు ప్రాంతమైన ప్రస్తుతం పర్ణశాలగా పిలువబడుతున్న దండకారణ్యంలో ఉండుటకు నిర్ణయించుకుని ఈ ప్రాంతంలోనే పంచవటి కుటీరాన్ని నిర్మించుకుని ఇక్కడ అరణ్యవాసం చేయుటకు ప్రదేశాన్ని ఎంపిక చేస్తున్నారు. పురాణాలలో చెప్పిన విధంగా సూర్పణక్క ముక్కు, చెవులను లక్ష్మణుడు కోయడం, రావణాసురుడు మారు వేషంలో వచ్చి సీతాపహరణ జరగడం తదితర పురాణ ఘట్టాలు ఈ ప్రాంతంలో జరిగినట్లు పురాణగాధలు చెపుతున్నాయి. పురాణాలలో చెప్పిన విధంగా అనేక ఆనవాళ్ళు పర్ణశాలలో ఉండడం, ఆ ఆనవాళ్ళను భక్తులు కల్లారా చూడడం, భక్తులు భక్తితో పులకరించడం, గౌతమీ నదీ తీరాన ఆహ్లాదకరమైన చారిత్రాక ఆనవాళ్ళను చూసి తరిస్తుంటారు. పర్ణశాల దేవాలయం పక్కనే ఉన్న పంచవటి కుటీరంలోని ఆనాటి పురాణ ఘట్టాలు కళ్ళకు కట్టేలా విగ్రహాల రూపంలో భక్తులకు దర్శనమిస్తుంటాయి.

**-సీతమ్మనారచీరల ప్రదేశం పురాణగాధలకు నిదర్శనం**

పర్ణశాల శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవాలయానికి సమీపంలోని సీతవాగు ఉంది. సీతమ్మవారు ప్రత్యేకంగా స్నానమాచరించుటకు ప్రదేశం కావాలని శ్రీరాములవారిని కోరగా తమ్ముడు లక్ష్మణుడిని ఏర్పాట్ల గురించి ఆదేశించగా లక్ష్మణస్వామి ఒక బాణాన్ని గుట్టపై సందిస్తాడు. ఆ గుట్టలో పడ్డ రంధ్రం నుండి జలపాతం తయారై ప్రవహిస్తూ గోదావరిలోకి వెళ్తుంది. ఆ ప్రదేశాన్నే సీతవాగుగా నామకరణం చేశారు. ఆ సీతవాగులో సీతమ్మవారు ప్రత్యేక స్నానమాచరించి నారచీరలను ఆరబెట్టుకుంటూ వామనగుంటలు ఏర్పాటు చేసి సీతారామచంద్రస్వామి వారి వామనగుంటల్లో ఆటలు ఆడుకునే వారని చరిత్రలు చెపుతున్నాయి. అలాగే సీతవాగులోని నేటికి పసుపు, కుంకుమ రాళ్ళు భక్తులకు దర్శనమిస్తుంటాయి. పర్ణశాల పుణ్యక్షేత్రానికి వచ్చే భక్తులు ఆ సీతవాగు ప్రదేశాన్ని సీతమ్మవారు నారచీరలు ఆరబెట్టుకున్న రాతిపై ఉన్న అచ్చులను చూసి భక్తితో పరవశించిపోతుంటారు. రాముడు, ఆజానబాహుడు అని పురాణాలు చెప్పే విధంగా ఈ సీతవాగు ప్రదేశంలోని రాములవారు కూర్చునే పెద్ద రాతి సింహాసనం నేటికి భక్తులకు దర్శనమిస్తుంటాయి. సీతమ్మవారి పాదాలు, రాముల వారి పాదాలకు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తుంటారు. సీతవాగు పక్కనే సూర్పణక్క ముక్కు, చెవులు కోసిన ప్రదేశం ఉన్నట్లుగా పురాణాలు చెప్పుతున్నాయి. సీతారామభక్తులకు పురాణాల్లో చెప్పిన విధంగా అనేక చారిత్రక ఆనవాళ్ళు పర్ణశాలలో దర్శనమివ్వడం భక్తులకు ఎంతో ఆనందాన్ని సంతోషాన్ని కలిగిస్తుంది.

**-భద్రాచలం క్షేత్రం వలె పర్ణశాలలో రాములవారి కళ్యాణం, ముక్కోటి ఉత్సవాలు**

భద్రాచలం పుణ్యక్షేత్రంలో ఉన్న శ్రీసీతారామచంద్రస్వామి వారికి ప్రతి సంవత్సరం శ్రీరామనవమి రోజున కళ్యాణం, వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలు ఎలా నిర్వహిస్తారో పర్ణశాలలో కూడా అంతే ప్రాముఖ్యతను ఇచ్చి క్షేత్రంలో శ్రీరామనవమి రోజున స్వామి వారి కళ్యాణం వైకుంఠ ఏకాదశి రోజున ముక్కోటి ఉత్సవాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. ఈ నెల 23వ తేదీ నుండి ముక్కోటి ఏకాదశి అధ్యయనోత్సవాలు పర్ణశాలలో ప్రారంభమవుతున్నాయి. జనవరి 01వ తేదీ సాయంత్రం శ్రీసీతారామచంద్రస్వామి వారిని సమీప గోదావరి నదిలో హంసవాహనంపై కూర్చోబెట్టి తెప్పోత్సవ కార్యక్రమాన్ని కూడా నిర్వహించనున్నారు. 02వ తేదీ ఉదయం శ్రీస్వామి వారి ఉత్తరద్వార దర్శనానికి అన్ని ఏర్పాట్లను ఆలయ అదికారులు చేస్తున్నారు. ముక్కోటి ఏకాదశి అధ్యయనోత్సవాలు సమీపిస్తున్న తరుణంలో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా భద్రాచలం దేవాలయ అదికారులు, పర్ణశాల గ్రామపంచాయతీ అధికారులు, మండల అధికారులు అన్ని ఏర్పాట్లను నిర్వహిస్తున్నారు.



# పంచాయతీలకు ఊరట

(మొదటి పేజీ తరువాయి..)

గ్రామపంచాయితీలకు కేంద్ర ప్రభుత్వం మూడు నెలలకొకసారి 15వ ఆర్థిక సంఘం నిధులు విడుదల చేస్తుంది. గత ఏప్రిల్ నుండి జమ కాకపోవడంతో రాష్ట్రం నుండి ప్రతి నెలా వచ్చేవి కూడా మూడు నెలలుగా అందకపోవడంతో సర్పంచ్‌లకు, కార్యదర్శులకు నిర్వహణ భారమైంది. ఎనిమిది నెలల అనంతరం మంజూరు కావడంతో కొంత ఊరట లభించినట్లయింది. పంచాయితీలకు కేంద్రం విడుదల చేసే క్రమంలో రాష్ట్ర ప్రభుత్వానికి ఇస్తే ఆర్థికశాఖ ద్వారా పంచాయితీ ఖాతాలో జమ అయ్యేవి. కేంద్ర ప్రభుత్వం పంచాయితీలకు నేరుగా విడుదల చేయాలని ఆలోచన చేసింది. పంచాయితీలలో కొత్తగా బ్యాంకు ఖాతాలను తెరిపించింది. ఈ ఖాతాలకు ఇప్పుడు నిధులు విడుదల చేసింది.

**నిధులను ఎలా వినియోగించాలంటే...**

కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన నిధులతో ఆయా గ్రామపంచాయితీల్లో తాగు నీటి అవసరాలు, పారిశుధ్య పనులు, సీసీ రోడ్లు, డ్రైనేజిల నిర్మాణాలు, విద్యుత్ బిల్లుల చెల్లింపులు, విద్యుత్ మోటార్ల కొనుగోలుకు వినియోగించాల్సి ఉంటుంది. మొత్తం నిధుల్లో 50 శాతం అభివృద్ధి పనులకు, 25 శాతం తాగు నీటి సరఫరా, 25 శాతం నిధులు పారిశుధ్యం కోసం ఖర్చు చేయాల్సి ఉంటుంది.

**ఖాతాలు స్తంభించే భాదలుండవు ఇక....**

కేంద్రం ఇచ్చే నిధులను నేరుగా ఆయా పంచాయితీ ఖాతాల్లో జమ చేస్తుండడంతో ఖాతాలు స్తంభించే భాదలు తీరనున్నాయి. గతంలో కేంద్రం నుండి వచ్చే నిధులను రాష్ట్ర ప్రభుత్వం స్థానికంగా వేరే అవసరాలకు వినియోగించుకునేది. పంచాయితీ ఖాతాలను మూడు, నాలుగు నెలల వరకు ఫ్రీజింగ్‌లో ఉంచేది. పంచాయితీలలో డబ్బులున్నా అవసరానికి వినియోగించుకోలేని పరిస్థితి ఉండేది. కానీ ప్రస్తుతం ఖాతాలను తెరిపించి నేరుగా జమ చేస్తుండడంతో ఆయా సర్పంచ్‌లు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# దోమలతో జాగ్రత్త

(మొదటి పేజీ తరువాయి..)

దోమలు కుట్టిన చోట తీవ్రమైన మంట, దద్దుర్లు వస్తున్నాయి. దీంతో జనం ఆందోళన చెందుతున్నారు. చలికాలంలో సైతం జనం ఫ్యాన్లు వేసుకుని దుప్పట్లు కప్పుకుని పడుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. దోమ అత్యంత ప్రమాదకరమైంది. వీటి ద్వారా పలు రకాల వ్యాధులు వస్తున్నట్లు అధ్యయనాల్లో తేలింది. పరిశుభ్రత లోపంతో దోమలు వృద్ధి చెందుతున్నాయి. ఆడ అనాఫిలస్ దోమ కుట్టడంతో మలేరియా వ్యాధి సోకుతుంది. పగటి వేళల్లో కుట్టే ఎడిస్ ఆడ దోమతో డెంగ్యూ వ్యాధి సం క్రమిస్తుంది. క్యూలెక్స్ ఆడ దోమ కుట్టడంతో మెదడవాపు వ్యాధి పిల్లలకు సోకుతుంది. ఎడిస్ దోమ వలన చికెన్ గున్యా, క్యులెక్స్ దోమతో ఫైలేరియా వ్యాధులు వస్తున్నాయి. ఫైలేరియాను బోదకాలు వ్యాధి అని కూడా అంటారు.

కొందరు తప్పనిసరి పరిస్థితుల్లో సూర్యుడు అస్తమించగానే ఇంటి తలుపులు మూసేసి కర్పూరం వెలిగించిన కొద్ది సేపటికి దోమలు కనిపించకుండా పోతున్నాయి. కర్పూరం దోమల నివారణకు కొంత మేరకు ఉపయోగపడుతుంది. నీటి ట్యాంకుల మూతలు సక్రమంగా పెట్టకపోవడం, నీరు నిల్వ ఉంచడంతో దోమలు పుట్టుకొస్తున్నాయి. దీంతో దోమల తీవ్రత పెరిగి జనం ఇబ్బందులు పడుతున్నారు. దోమ తెరలు, కాయిల్స్‌ను దోమల నివారణకు వినియోగిస్తున్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో కిటికీలకు జాలీలను కూడా ఏర్పాటు చేసు _న్నారు. గ్రామపంచాయితీ సిబ్బంది దోమల నివారణ మందులను గ్రామాల్లో పిచికారీ చేస్తున్నారు. అయినప్పటికీ అదుపులోకి రాకపోవడంతో దోమల తీవ్రత పెరిగి జనజీవనానికి ఇబ్బందిగా మారింది. చలికాలంలో సైతం దోమలు తీవ్ర స్థాయిలో సైతం తీవ్ర స్థాయిలో ఉండడంతో పాలుపోని స్థితి నెలకొంది.

ఎప్పటికప్పుడు మురుగు కాలువలను శుభ్రం చేస్తున్నారు. నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకుంటున్నారు. ఇదిలా ఉండగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆధ్వర్యంలో గ్రామాల్లో అవగాహన సదస్సులు కూడా నిర్వహిస్తున్నారు. బోదకాలు వ్యాధి రాకుండా తీసుకోవాల్సిన చర్యలను వైద్య సిబ్బంది తెలియజేస్తున్నారు.

బోదకాలు వ్యాధి నివారణకు ఆల్బెండజోల్ మాత్రలను కూడా పంపిణీ చేస్తున్నారు. గ్రామాల్లో ఎఎన్ఎంలు, ఆశా వర్కర్లు ఇంటింటికి తిరుగుతూ నీరు నిల్వ ఉండకుండా చూసేందుకు చర్యలు సూచిస్తున్నారు. దోమలు పుట్టకుండా కుట్టకుండా ఏ ఏ జాగ్రత్తలు పాటించాలో ప్రజలను చైతన్యపరుస్తున్నారు. మరుగుదొడ్ల పైపులకు జాలీలను ఏర్పాటు చేయాలనిన పేర్కొంటున్నారు. అవగాహన సదస్సుల్లో ప్రజలకు సూచనలు, సలహాలు ఇస్తున్నారు. వానాకాలం వరి పొలాలు కోయడంతో వరి పైర్లపై ఉండాల్సిన దోమలన్ని గ్రామాల్లోని నివాసాల మధ్య చేరాయని పలువురు పేర్కొంటున్నారు. ఏది ఏమైనప్పటికీ దోమల బెడదను అరికట్టేందుకు తగిన చర్యలు తీసుకోవడంతో పాటు జాగ్రత్తలు పాటించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. లేని పక్షంలో జనం వ్యాధుల బారిన పడి నష్టపోవాల్సి వస్తుంది.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

**ఖానాపురం, డిసెంబర్ 10, ప్రభాతవార్త**

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్రగాయాలైన సంఘటన మండల కేంద్రంలోని తుంగబందం కాల్వ వద్ద శనివారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పందిళ్ల సాయికుమార్ నర్సంపేట నుండి ఖమ్మం వెళుతుండగా ప్రమాధవశాత్తు ట్రాక్టర్ డీకొనడంతో సాయికి తీవ్ర గాయాలయ్యాయి. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు వ్యక్తిని నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఎస్ఐ తిరుపతి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



## వీహెచ్‌పీ ఆధ్వర్యంలో భగవద్గీత కంఠస్త పోటీలు



**కొత్తగూడెం మున్సిపాలిటీ, డిసెంబర్ 10 – ప్రభాతవార్త:**

విశ్వహిందూ పరిషత్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో భగవద్గీత కంఠస్త పోటీలను శనివారం నిర్వహించారు. వివిధ కేటరగిల్లో విద్యార్థులకు పోటీలు నిర్వహించి ప్రతిభ కనపర్చిన వారికి బహుమతులు అందించారు. ఈ నెల 18వ తేదీన ఆదివారం జరిగే జిల్లాస్థాయి పోటీల్లో పాల్గొంటారని, అందులో పత్రిభ కనపర్చిన వారు 27వ తేదీన జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో వందనపు శ్రీధర్, చిరంజీవి, రామడుగు రామకృష్ణ, ఆగుళ్ల యాకయ్య, విశ్వనాథ శర్మ, భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రామవరం పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో దేశ ప్రగతిలో మేముసైతం



**కొత్తగూడెం, డిసెంబర్ 10 – ప్రభాతవార్త:**

రామవరం పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో దేశ ప్రగతిలో మేము సైతం అనే కార్యక్రమాన్ని శనివారం ఏర్పాటు చేశారు. టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ పాల్గొని మాట్లాడుతూ... నేను నవ్వు కలిస్తే మనం.. మనం కలిస్తే జనం.. అని ప్రజలతో మమేకమైన మహ్మద్ ముస్తఫా తండ్రి జానిమాయా పేరుతో రామవరం పారిశుధ్య కార్మికులకు మూడు టైర్ల రిక్షా రజాక్ చేతుల మీదుగా అందించారు. కాలనీల్లోని ఇరుకు రోడ్లలో చెత్త సేకరించి తీసుకు వెళ్లడానికి పారిశుధ్య కార్మికులకు అనువుగా ఉంటుందని, వారికి ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్కే గౌస్, శనిగరపు కుమార్, సత్తార్‌పాషా, మజీద్, గౌస్, ఖాజా, జానీ, హఫీజుద్దీన్, కొమరయ్య, చంద్రయ్య, సలిగంటి తిరుపతి, పీఆర్సీ రెడ్డి, దుర్గ, ప్రసాద్, అంకుష్, రెహమాన్, శ్రీనివాస్, ఆలీ, పారిశుద్య కార్మికులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## టాస్క్ ఫోర్స్ కార్యాలయన్ని సందర్శించిన పోలీసు కమీషనర్



**వరంగల్ క్రైమ్ ప్రభాతవార్త డిసెంబర్ 10:**

వరంగల్ పోలీస్ కమీషనర్ గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం వరంగల్ పోలీసు కమీషనర్ ఏ.వి రంగనాథ్ తోలిసారిగా వరంగల్ పోలీస్ కమీషనరేట్ కార్యాలయమును సందర్శించారు. ఈ సందర్బంగా టాస్కోర్స్ ఇంచార్జ్ అదనపు డిసిపి వైభవ్ గైక్వాడ్ ఇన్స్పెక్టర్ నరేష్ కుమార్ పోలీసు కమీషనర్‌కు పుష్పా గుచ్చాలను అందజేసి స్వాగతం పలికారు. కమీషనర్ ముందుగా టాస్ఫోర్స్ కార్యాలయంలో విధులు నిర్వహించే పోలీసులను వ్యక్తి గత పరిచయం చేసుకోని కార్యాలయన్ని పరిశీలించారు. అనంతరం టాన్క్ఫర్స్ పనితీరు పై అధికారులు అందజేసిన నివేదిక ద్వారా టాస్ఫ్ఫర్స్ పని తీరును తెలుసుకున్నారు. ఈ సందర్బంగా కమీషనర్ మాట్లాడుతూ ప్రధానంగా గంజాయి క్రయ విక్రయాలను కఠినంగా అణివేమడంతో మన పాత్ర ముగిసిపోదని ముఖ్యంగా ఏపీప్రాంతాల నుండి గంజాయి రవాణా జరుగుతోంది ఇందుకు కారణమైన ప్రధాన నిందితులను గుర్తించి వారిని పట్టుకోవడం ద్వారా గంజాయి అక్రమ రవాణా చెక్ పెట్టగలమని. వరంగల్ నగరంలో రౌడి షీటర్లుతో పాటు తరుచుగా భూ కబ్జాలకు పాల్పడే వారి పట్ల మెతక దోరణితో వుండవద్దని విరి వ్యవహార శైలికి గల కారకులను కూడా గుర్తించి వాని పై పీడీ యాక్ట్ కేసులను నమోదు చేయాలని సూచించారు. ఆ కార్యక్రమంలో ఎస్.ఐ లవణకుమార్ నిస్సారపాషాతో పాటు ఇతర టాస్కోర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ వేడుకలు



## బాంబులు పేల్చి స్వీట్లు పంచుకున్న కార్యకర్తలు

**నర్సంపేట, డిసెంబర్ 10, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నాయకత్వంలో ఏర్పాటు చేసిన బి.ఆర్.ఎస్ పార్టీ ఆవిర్భావ వేడుకలు నర్సంపేట పట్టణంలో వరంగల్లో అమరవీరుల కూడలి వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నాగిల్లి వెంకటనారాయణ, మండల పార్టీ అధ్యక్షుడు నామాల సత్యనారాయణ, మున్సిపల్ చైర్ పర్సన్ గుంటి రజనీకిషన్‌లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న ప్రజా సంక్షేమ పథకాలు దేశవ్యాప్తంగా అమలు చేయుటకు బిఆర్ఎస్ పార్టీ నిర్మాణం అయిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నల్ల మనోహర్ రెడ్డి, డాక్టర్ లెక్కల విద్యాసాగర్ రెడ్డి, పట్టణ కార్యదర్శి వెన్ను ముద్దల శ్రీధర్ రెడ్డి, కౌన్సిలర్లు దార్ల రమాదేవి, జురు రాజు, రాయుడి కీర్తి, గంధ రజిత, అధ్యక్షుడు మచిక నరసయ్య, ఎంపిటిసి వీరన్న, సర్పంచ్ కడారి రవి, యువజన సంఘం అధ్యక్షుడు రాయుడు, దుష్యంత్ రెడ్డి, మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఇర్ఫాన్, వార్డు అధ్యక్షుడు రాయరాకుల సారంగం, దొంగల సురేష్, సాలయ్య, బాబు, రవి, శివకోటి తదితరులు పాల్గొన్నారు.

### నెక్కొండలో....

నెక్కొండ మండల కేంద్రం అంబేద్కర్ సెంటర్‌లో శనివారం ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆదేశాల మేరకు బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సంగాని సూరయ్య



ఆధ్వర్యంలో భారత రాష్ట్ర సమితి ఆవిర్భావ వేడుకలు స్వీట్లు పంచుకొని సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా సంగాని సూరయ్య మాట్లాడుతూ టిఆర్ఎస్ నుంచి బీఆర్‌గా ఆవిర్భావించిన సందర్భంలో దేశానికి మంచి రోజులు వచ్చాయని విజన్ ఉన్న నాయకుడి చేతిలో రాష్ట్రం ఏ విధంగా అభివృద్ధి చెందిందో అదేవిధంగా దేశం కూడా అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ పిఎసిఎస్ చైర్మన్ మారం రాము, నర్సంపేట బార్ అసోసియేషన్ అధ్యక్షులు కొమ్ము రమేష్‌యాదవ్, నెక్కొండ మండల మార్కెట్ చైర్మన్ గుంటుక సోమయ్య, తదితరులు పాల్గొన్నారు.

### చెన్నారావుపేటలో....

బిఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలు చెన్నారావుపేట మండల కేంద్రంలో శనివారం ఘనంగా జరిగాయి. ఇప్పటి వరకు టీఆర్ఎస్‌గా ఉన్న పార్టీ ఈ నెల 9 నుండి జాతీయ స్థాయిలో బీఆర్ఎస్‌గా ఏర్పడింది. ఈ వేడుకను



పురస్కరించుకొని ఆ పార్టీ శ్రేణులు మండల కేంద్రంలో బానా సంచా పేల్చి సంబరాలు నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి జున్నుతుల రాంరెడ్డి, జిల్లా కోఆప్షన్ సభ్యుడు ఎండి రఫి, గ్రామ సర్పంచ్ కుండె మల్లయ్య, అమీనాబాద్ సొసైటి చైర్మన్ మురహరి రవి, మండల కోఆప్షన్ ఎం.ఎ.గఫర్, గ్రామ పార్టీ అధ్యక్షులు కందగట్ల సాంబయ్య, మండల ఉపాధ్యక్షులు కుసుమ నరేందర్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు నర్మెట సాంబయ్య, వార్డు సభ్యులు శ్రీధర్‌రెడ్డి, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

### దుగ్గొండిలో....

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ బిఆర్ఎస్ పార్టీ గులాబి జెండాను ఆవిష్కరించిన సందర్భంగా మండల కేంద్రంలోని గిర్నిబావిలో శనివారం బిఆర్ఎస్ పార్టీ నాయకులు బానా సంచా పేల్చి స్వీట్లను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎంపిపి కాట్ల కోమల భద్రయ్య మండల పార్టీ అధ్యక్షుడు సుకినె రాజేశ్వర్‌రావు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ నిరుపేదల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రతి ఒక్కరిని ఆదుకుంటున్నారన్నారు. బడుగు బలహీణ వర్గాల కోసం పథకాలను ప్రవేశపెట్టి అండగా నిలుస్తున్నారన్నారు. పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు ఒడేటి తిరుపతిరెడ్డి, మోడెం విద్యాసాగర్, మొగ్గం మహేందర్, నాయకులు కంచరకుంట్ల శ్రీనివాస్‌రెడ్డి, పుచ్చకాయల బుచ్చిరెడ్డి, రజినీకర్‌రెడ్డి, సింగతి రాజన్న, సింగనోయిన లింగయ్య, రాజు, మోహన్, నూతన కంటి శ్రీనివాస్, మోడెం రాజమౌళి, యార శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# పరకాల వార్త

## తుఫాన్ సూచికతో భయాందోళనలో అన్నదాతల

పరకాల- ప్రభాతవార్త



విత్తనం పెట్టినప్పటి నుండి పంట చేతికొచ్చే వరకు రైతన్నకు అడుగడుగునా కష్టాలే రెండు రోజుల నుండి ప్రకృతిలో వాతావరణ మార్పు వల్ల పత్తి, కల్లాల్లో ఆరబోసిన వడ్ల తడిసి, కందికి పురుగు సోకడం జరుగుతుందని మబ్బు ఏర్పడడంతో తుఫాన్ వచ్చే అవకాశాలు ఉన్నందున పరకాల డివిజన్‌లోని రైతులు భయాందోళనకు గురికావాల్సి వస్తుంది. అసలే ఈ సంవత్సరం అధిక వర్షాలతో మొక్కలు ఎదుగుదశలో నీట మునిగిపోవడం జరిగింది. కాస్త కూస్తా ఉన్న పత్తిని కాపాడుకున్న రైతన్న ఈ తుఫాన్ ప్రభావంతో పూర్తిగా నష్టపోయే ప్రమాదం ఉందని రైతన్నలు భయాందోళనకు గురవుతున్నారు. ఈ సంవత్సరం పురుగు మందులు యూరియా డిఏపి పోటాష్ తదితర వ్యవసాయ ఎరువులకు ధరలు పెరగడంతో ప్రస్తుతం పెట్టిన పెట్టుబడికి కూడా వెళ్లే పరిస్థితి లేదని తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నష్టపోయిన రైతులకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

## బాదిత కుటుంబాన్ని వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలి

### బీఎస్పీ జిల్లా అధ్యక్షులు శనిగరపు రాజు

పరకాల, డిసెంబర్ 10, ప్రభాతవార్త

పరకాల పట్టణంలోని మాదారంలో షాట్ సర్క్యూట్‌తో పెంకుటిల్లు దగ్ధమైన సూదమల్ల సమ్మక్క కుటుంబానికి బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పరామర్శించి నిత్యవసర సరుకులను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు శనిగరపు రాజు మాట్లాడుతూ సమ్మక్క కుటుంబం ఇల్లు కూలి పోవడానికి కేవలం పేదరికం కారణమన్నారు. తెలంగాణ ప్రభుత్వం పేదలకు ఇస్తానన్న డబుల్ బెడ్‌రూమ్ ఇచ్చి ఉంటే ఈ ఇల్లు కాలిపోక పోవునా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. వెంటనే ప్రభుత్వం కుటుంబాన్ని ఆదుకొని డబుల్ బెడ్‌రూమ్, 10లక్షల ఎక్స్‌గ్రేసియా ప్రకటించాలని ప్రభుత్వాన్ని శనిగరపు రాజు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు కందుకూరి కిషోర్, దరిగి ధన్‌రాజ్, పరకాల నియోజకవర్గ ఇంచార్జి పసుల వినయ్, నియోజకవర్గ అధ్యక్షులు ఎల్లూరి శ్రీనివాస్, కర్రె రమేష్, ఒనపాకల కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ధీమా పెట్టుకున్న వారు..! డీలాపడతారా..?

### -టికెట్ ఆశించే వారికి దడ...

### పరకాల సెగ్మెంట్ తీరు

పరకాల-ప్రభాతవార్త




ఒకవైపు సిట్టింగ్‌లకే పార్టీ టికెట్ అంటున్న అధినేత ప్రకటనతో ధీమా పెట్టుకున్న వారికి చివరిలో డీలా పడతారా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికీ సిట్టింగ్ అభ్యర్థితోపాటు మరికొందరు ఆశావాహులు సైతం అధికార పార్టీ టికెట్ పై ఆశ పెట్టుకున్న వారున్నారు. అయితే ఇప్పటికే ఆ ఆశవాహులు తమదైన రీతిలో నియోజకవర్గంలోని పలు గ్రామాలలో పర్యటించడం గమనార్హం. అనూహ్యంగా మునుగోడు ఉప ఎన్నికలో వామపక్షాలతో పొత్తు పెట్టుకున్న రాష్ట్ర అధినేతకు పరకాల సెగ్మెంట్ సంశయాత్మకంగా మారే పరిస్థితులు కనిపిస్తున్నాయి. గతంలో పరకాల టిడిపి సిపిఐ ఉమ్మడి అభ్యర్థిగా పోటీ చేసిన పోతరాజు సారయ్య(సిపిఐ) విజయం సాధించడం గమనార్హం. కాగా వామపక్షాలు పరకాల స్థానాన్ని కేటాయించాలని డిమాండ్ చేసే అవకాశాలు ఉన్నాయంటున్నారు. అధికార పార్టీకీ సందిగ్ధ పరిస్థితిలా మారే అవకాశాలు లేకపోలేదు. ఒకప్పుడు కాంగ్రెస్ పార్టీకి కొన్ని పర్యాయాలు కంచుకోటలా ఉన్న పరకాల సెగ్మెంట్ క్రమేణ బిజెపి, సిపిఐ, టిడిపి, హయాంలోకి మారిపోయింది. అయితే పరకాల సెగ్మెంట్ నుంచి హ్యాట్రిక్ ఎవరు సాధించలేదని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. అంతే కాకుండా ఒకసారి ఓడిపోయిన అభ్యర్థి తదుపరి ఎన్నికల్లో గెలిచిన సందర్భాలు ఉన్నాయని చెబుతున్నారు. అయితే వివక్షాలు సైతం యువత ఓటర్లను ఆకర్షించడానికి దృష్టి సారించి ఓటు బ్యాంకును కాపాడు కోవాలని ప్రయత్నిస్తున్నాయని తెలుస్తోంది. ఈ ప్రాంత ప్రజలతో సత్సంబంధాలు ఉన్న అభ్యర్థికే టికెట్ కేటాయించాలని వడబోత పరిశీలన కార్యక్రమంలో నిమగ్నమైనట్లు సమాచారం. ఆయా విపక్ష పార్టీల అభ్యర్థి అభిప్రాయపడుతున్నారు. దీంతో పరకాల సెగ్మెంట్ పరిస్థితి ప్రశ్నార్థకంగానే ఉంటుందని పలువురు చెబుతున్నారు. ఇప్పటికే ఆయా ప్రధాన పార్టీల నేతలకు దడ పట్టి పడిస్తున్నట్లు సమచారం.



# బీఆర్ఎస్‌తో సంచలనాలు నమోదు ఖాయం

### బిఆర్ఎస్ పట్టణ ఉపాధ్యక్షుడు దుంపేటి నాగరాజు

పరకాల, డిసెంబర్ 10, ప్రభాతవార్త



అభివృద్ధి సంక్షేమం, శాంతి సామరస్య భారతే లక్ష్యంగా సీఎం కేసీఆర్ జాతీయ పార్టీని స్థాపించి, జాతీయ రాజకీయాల్లోకి వెళుతున్న సందర్భంగా తెలంగాణ బిడ్డకు అఖండ మద్దతు అందిద్దామని బిఆర్ఎస్ పట్టణ ఉపాధ్యక్షుడు దుంపేటి నాగరాజు ఒక ప్రకటనలో తెలిపారు. దసరా రోజున మధ్యాహ్నం సీఎం కేసీఆర్ జాతీయ పార్టీని ఏర్పాటు చేయడం జరిగిందని, ఎన్నికల కమీషన్ ఆమోదం తెలవడంతో శుక్రవారం అధికారికంగా టిఆర్ఎస్ పార్టీ బిఆర్ఎస్ పార్టీగా రూపాంతరం చెందిందన్నారు. 70 ఏళ్లలో జరగని అభివృద్ధి సంక్షేమ 8 ఏళ్లలో చేసి చూపించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. తెలంగాణ మోడల్‌గా దేశాన్ని అభివృద్ధి చేయడానికే సీఎం కేసీఆర్ జాతీయ రాజకీయాల్లోకి వెళుతున్నారని ఆయన తెలిపారు. ఒక్క పలుచని నాయకుని మనోధైర్యంతో, పిడికెడు మందితో ప్రారంభమై నాలుగున్నర కోట్ల ప్రజల ఆకాంక్షగా మరి తెలంగాణ స్వప్నంను నెరవేర్చిన పార్టీగా చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించబడిందన్నారు. స్వరాష్ట్రం కోసం తన ప్రాణాన్ని ఫణంగా పెట్టిన కేసీఆర్, తెలంగాణ సాధించిన వ్యక్తిగా... ప్రజల ఆశీస్సులతో సీఎంగా బాధ్యతలు చేపట్టి అతని కాలంలోనే తెలంగాణను దేశంలో అగ్రస్థానంలో నిలిపారన్నారు. రెండవ సారి సైతం, అభివృద్ధి సంక్షేమం గీటురాయిగా.. ప్రజల మద్దతుతో... అధికారంలోకి రావడం జరిగిందన్నారు. సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమం చూసి కేంద్రం, కేంద్ర మంత్రులు నీతి అయోగ్, దేశ, విదేశ ప్రముఖులు దేశానికి రోల్ మోడల్, ఆదర్శమని తెలంగాణను ఎన్నో సార్లు అభినందించారన్నారు. పిడికెడు మందితో ఏర్పాటు చేసిన టిఆర్ఎస్ పార్టీ మీద ఎన్నో విమర్శలు చేశారని, కానీ ఎన్ని అడ్డంకులు ఎదురైనా సీఎం కేసిఆర్ తెలంగాణ సాధించి, 8 ఏళ్లలో తెలంగాణను అభివృద్ధి, సంక్షేమంలో దేశంలోనే నెంబర్ వన్‌గా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. జాతీయ స్థాయిలో రాజకీయాలను సీఎం కేసిఆర్ శాసించడం ఖాయమన్నారు.

# అభివృద్ధిలో అదృశ్యమైన ధోబి ఘాట్..!

### మరోచోట నిర్మించి ఇవ్వాలి

### టిఆర్ఎస్ కన్వీనర్ నార్లగిరి కుమారస్వామి

పరకాల, డిసెంబర్ 10, ప్రభాతవార్త



దామెర చెరువును మినీ ట్యాంక్‌బండ్‌గా నిర్మాణం చేయడంతో చెరువు శిఖంలో నిర్మించిన దోబీ ఘాట్ అదృశ్యమైపోయిందని తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి ఈస్ట్ జోన్ కన్వీనర్ నార్లగిరి కుమారస్వామి ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం పరకాల పట్టణంలో దామెర చెరువును రజక ఉద్యోగుల సంఘం రాష్ట్రగౌరవ అధ్యక్షుడు నేరేళ్ల విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో రజక సంఘం నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కుమారస్వామి మాట్లాడుతూ దామెర చెరువు శిఖంలో సుమారు 6 ఎకరాల 18 గుంటల స్థలం కేటాయించి రజకుల సౌకర్యార్థం దోబీ ఘాట్ నిర్మించి ఇచ్చారన్నారు. అయితే కొన్నాళ్ల ఉపయోగంలో ఉన్న అది నీటి తీవ్రతతో నిరుపయోగంగా మారిందని తెలిపారు. ప్రస్తుతం మినీ ట్యాంక్‌బండ్ నిర్మాణాలతో దోబీ ఘాట్‌తో పాటు ఆ ప్రాంతంలో ఉండే సమాదులు కూడా ఆ నిర్మాణంతో కలిసిపోయాయన్నారు. పరకాల పురపాలక సంఘం నడిబొడ్డున దామెర చెరువులో నిర్మించిన దోబి ఘాట్‌ను పునర్మించి ఇవ్వాలని కోరారు. దోబీ ఘాట్ నిర్మాణానికి ముందు రజకులంతా పరకాల శివారులోని చలివాగు వద్ద బట్టలు ఉతికే వారన్నారు. సుమారు మూడు కిలో మీటర్ల దూరం వరకు మసిబట్టలు మోసుకువెళ్లే వారిని గుర్తించి అప్పటి పాలకులు పరకాలకు ఆనుకొని ఉండే దామెర చెరువు శిఖంలో 6, 18 ఎకరాల భూమి కేటాయించి దోబి ఘాటన్ నిర్మించారన్నారు. అక్కడ బోరు వేయకపోవడంతో నీరు లేక అది నిరుపయోగమైందని తెలిపారు. ప్రస్తుతం అది కాస్త మినీ ట్యాంక్ బండ్ అభివృద్ధి పనుల్లో అదృశ్యమైపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా పాలకులు స్పందించి మరొకచోటి దోబీ ఘాట్ నిర్మించి రజకులకు జీవనోపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంలో మడిదొడ్డి గణేష్, నేరేళ్ల రంజిత్‌కుమార్, రాసమల్ల రాజయ్య, నేరేళ్ల రాజు, పైండ్ల రాజు, ఒరుగంటి రవి, ఒరుగంటి రమా, పున్నం సంపత్, ఇల్లందుల శివ, మిడిదొడ్డి సాంబమూర్తి, పైండ్ల రవీందర్, వాయినాల నరసింహ రాములు, కొత్తపల్లి శంకర్, నేరేళ్ల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# కాబోయే వధువును ఆశీర్వదించిన జడ్పీచైర్‌పర్సన్ గండ్ర జ్యోతి

**శాయంపేట, డిసెంబరు 10 ప్రభాతవార్త :** మండలకేంద్ర వాస్తవ్యులు, పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ మారపల్లి నందం-ఆనంద అర్పని కుమార్తె అనుజ్ఞ పెళ్లి వేడుకల్లో కాబోయే వధువును శనివారం జడ్పీచైర్‌పర్సన్ గండ్ర జ్యోతి హాజరై ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు గంగుల మనోహర్‌రెడ్డి, ఎంపీటీసీ దైనంపల్లి సుమన్, పత్తిపాక సర్పంచ్ చిట్టిరెడ్డి రాజిరెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు రాజేందర్, పాపయ్య, గంగుల కృష్ణరెడ్డి, రాజ్‌మహ్మద్, మారపెల్లి మోహన్ తదితరుల పాల్గొన్నారు.




## పీడీఎస్‌యు తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నరసింహారావు

**ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 10 ప్రభాతవార్త :** ఈనెల 7,8వ తేదీలలో హైదరాబాద్‌లో జరిగిన పీడీఎస్‌యు రాష్ట్ర 22వ మహాసభలలో ఉమ్మడి వరంగల్‌జిల్లాకు చెందిన బి.నరసింహారావును పీడీఎస్‌యు తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. చిన్నతనం నుంచే విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం, ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం, మైనార్టీ వర్గాల విద్యార్థులకు ఉచిత నాణ్యమైన విద్య దక్కాలని, పాలకవర్గాలు విద్యారంగంలో తీసుకవస్తున్న విద్యార్థి వ్యతిరేక సంస్కరణలను ప్రతిఘటిస్తు అనేక విద్యార్థి ఉద్యమాలు ఉమ్మడి వరంగల్ జిల్లాలో నిర్వహించారు. ప్రస్తుతం కాకతీయ యూనివర్శిటీలో పొలిటికల్ సైన్స్ డిపార్ట్‌మెంట్‌లో పీహెచ్‌డీ పరిశోధక విద్యార్థిగా కొనసాగుతున్నాడు. పీడీఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నుకున్న మహాసభ ప్రతినిధులకు రాష్ట్ర అధ్యక్షులు రామకృష్ణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్.ఆజాద్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం పాలకవర్గాలకు వ్యతిరేకంగా మడమతిప్పని పోరాటాలు నిర్వహిస్తామని ఈసందర్భంగా ఆయన తెలిపారు.

## బాధిత కుటుంబాలకు జీఎస్ఆర్ పరామర్శ



**శాయంపేట, డిసెంబరు 10 ప్రభాతవార్త :** మండలంలోని నూర్జహాన్‌పల్లి గ్రామంలో చెలుపూరి ఐలయ్య, గుగులోతు కరుణాకర్, సాధనపల్లి గ్రామంలో పాక లింగయ్య యాదవ్, ఆరె లింగయ్య,మాందారి పేట గ్రామంలో లోకలబోయిన పవన్‌కుమార్ ఇటీవల వివిధ కారణాలతో మృతిచెందగా శనివారం భూపాలపల్లి నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జి గండ్ర సత్యనారాయణ రావు వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. అనంతరం మృతిచెందిన వారి చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. పరామర్శ కార్యక్రమంలో గండ్ర సత్యనారాయణ వెంట ఆయా గ్రామాల అధ్యక్షులు, కాంగ్రెస్‌పార్టీ నాయకులు ఉన్నారు.

## ఆర్ట్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులకు బహుమతులు



**ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 10 ప్రభాతవార్త :** హన్మకొండ పింగిలి మహిళ కళాశాలలో నిర్వహించిన జిల్లాస్థాయి యువజన ఉత్సవాల కార్యక్రమంలో ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్ ముగ్గురు విద్యార్థులు బీఏ ఫైనల్ ఇయర్ చదువుతున్న పి.మంజునాయుడుకు ఉపన్యాస విభాగంలో, బీఏ మొదటి సంవత్సరం చదువుతున్న జి.వెంకన్న రంగోలిలో, అదేవిధంగా బిఏ చివరి సంవత్సరం చదువుతున్న ఎన్.కృష్ణకు సోలో డ్యాన్స్‌లో మొదటి బహుమతులు గెలుచుకున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బన్న ఐలయ్య తెలిపారు. శనివారం కళాశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో కళాశాల వైస్‌ప్రిన్సిపల్ ఆచార్య హనుమంతు, ఎన్ఎస్ఎస్‌సి విభాగం అధ్యాపకులు డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ కనకయ్య, డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ చందులాల్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కారుణ్య నియమాక పత్రాలు అందజేసిన జీఎం పర్సనల్

**కొత్తగూడెం, డిసెంబర్ 10 – ప్రభాతవార్త:** కార్పోరేట్ ఏరియా నుంచి కారుణ్య నియామకాల కోసం మెడికల్ ఇన్ వాలిడేట్ అయిన కార్మికుల పిల్లలకు శనివారం జీఎం పర్సనల్ బసవయ్య చేతుల మీదుగా నియామక ఉత్తర్వులు అందించారు. సీఎం కేసీఆర్, సీఎండీ శ్రీధర్ ఆదేశాల మేరకు కారుణ్య నియామకాల్లో భాగంగా ముగ్గురికి నియామక పత్రాలు అందించినట్లు తెలిపారు. సంస్థలో ఉద్యోగం పొందడం ఒక అదృష్టమని, నీతి నిజాయితీ, క్రమశిక్షణ, నిబద్ధతతో రక్షణ సూత్రాలు పాటిస్తూ విధులు నిర్వహజంచాలన్నారు. ఈ కార్యక్రమంలో చీఫ్ ఆఫ్ సెక్యూరిటీ హనుమంతరావు, డీజీఎం పర్సనల్ శ్రీనివాసరావు, డీవైపీఎం ముకుంద సత్యనారాయణ, సీనియర్ పీవోలు సుశీల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థిని విద్యార్దులు బాగ చదవాలి



**ఎల్కతుర్తి ప్రభాతవార్త డిసెంబర్ 10:** మండల కేంద్రంలో ఉన్న కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల విద్యాలయంలో ఎనిమిదవ తరగతి విద్యార్థిని కరుణ, ఒకేషనల్ నర్సింగ్ ప్రథమ సంవత్సరం చరువుతున్న విద్యార్థిని శివాణిలకు కిట్లు అందించినట్లు సేవా స్వచ్చంద సంస్థ ప్రదాన కార్యదర్శి అయిత ఉషాబాస్కర్ తెలిపారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ విద్యార్ధినీలు భాగ చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. వారికి చదువుకు కావలసిన స్టడీమెటీరీయల్ యూనిఫామ్ హెల్తె కిట్స్ అందించినట్లు వారు తెలిపారు. సంస్ద వ్యవస్దాపకుడు జూపక రత్న ప్రణయ్ మాట్లాడుతూ విద్యార్దులకు చదువు అనేది చాలా ముఖ్యం అని చదువుపైనే దృష్టి సారించి జీవిత లక్ష్యలను ఎంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రదానోపాధ్యాయురాలు శ్రీమతి అనిత దేవి తోపాటు సంస్ద ఉపాధ్యక్షుడు ఆనందం సభ్యులు ప్రదీప్ రోకుల లక్ష్మి జగన్ సభ్యులు సందీప్ పాఠశాల ఉపాధ్యాయులు సునీత స్రవంతి జ్యోత్స్న కరుణ తిరుపతి విజయ అనురాధ విద్యార్దినులు తదితరులు పాల్గొన్నారు.

## సమస్త మానవాళికి హక్కులు కల్పించింది బీఆర్ అంబేద్కర్



**నయీంనగర్, డిసెంబరు 10 ప్రభాతవార్త :** హన్మకొండ అంబేద్కర్ చౌక్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద మానవ హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకుని బాబా సాహెబ్ బీఆర్. అంబేద్కర్‌కు భగవాన్ బుద్ధుడికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తరాల సందీప్, బీఎస్ఐ జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ కొంగర జగన్ హాజరై కులం, మతం తేడా లేకుండా పుట్టిన ప్రతీ జీవికి స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వంతో కూడిన జీవన విధానాన్ని ఆయన భారతదేశ ప్రజలకు అందించారన్నారు. అలాంటి గొప్ప వ్యక్తి బాబా సాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు. అలాంటి గొప్ప వ్యక్తి సూచించిన విధానంలో ప్రతీ ఒక్కరు కూడా నడవాలని వారు సాధించిన హక్కులను న్యాయం చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో బీఎస్ఐ జిల్లా అధ్యక్షుడు పి.కృష్ణస్వామి, ఉపాధ్యక్షులు పి.సాంబయ్య, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు జెట్టి సుప్రవీణ్, జైవిక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆసరా పెన్షన్‌దారుల కష్టాలు తీర్చిన గ్రామసర్పంచ్ కందగట్ల రవి



**శాయంపేట, డిసెంబరు 10 ప్రభాతవార్త :** విక్రమార్కుని వలే పట్టుబడితే పని జరగాల్సిందే.. ఎక్కడ ఉన్నా ఆయన ధ్యాసంతా శాయంపేట ప్రజలకోసమే.. తాను ఎక్కడ ఉన్నా తన ఆలోచనంతా మండల అభివృద్ధికోసమే అని మరోసారి నిరూపించారు శాయంపేట సర్పంచ్ కందగట్ల రవి. మండలకేంద్రంలో ఆసరా పెన్షన్ పంపిణీలో భాగంగా గతంలో ఒకే బయోమెట్రిక్ మిషన్ ద్వారా 1700మంది లబ్ధిదారులకు పంపిణీ చేసేవారని, తద్వారా పెన్షన్ దారులు, వృద్ధులు, వికలాంగులు రోజుల తరబడి ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని లబ్ధిదారులు సర్పంచ్ దృష్టికి తీసుకరాగా, స్పందించిన సర్పంచ్ కందగట్ల రవి పోస్టల్ అధికారులతో మాట్లాడి మరో రెండు బయోమెట్రిక్ మిషన్లు ఏర్పాటు చేయడంలో చాలాకాలంగా తాము పడుతున్న ఇబ్బందులు తీరనుండడంతో పెన్షన్ దారులు గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలియచేశారు.




# దేశ ప్రజలను మోసం చేసేందుకే బీఆర్ఎస్ పార్టీ

**నర్సంపేట,డిసెంబర్ 10, ప్రభాతవార్త**
బీఆర్ఎస్ పార్టీ పేరుతో అధికారం చేజిక్కించుకొని ఇంత కాలం రాష్ట్ర ప్రజలను మోసం చేసిన ముఖ్యమంత్రి కేసిఆర్ దేశ ప్రజలను మోసం చేసేందుకే బీఆర్ఎస్ పార్టీని పెట్టుకున్నారని బిజెపి పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం 2018 ఎన్నికల్లో ఇచ్చిన హామీలను విస్మరించి ప్రజలను మోసం చేసిందన్నారు. రాష్ట్రంలో ఇచ్చిన వాగ్ధానాలను నెరవేర్చలేని కేసిఆర్ దేశంలో ఏవిధంగా నెరవేరుస్తారని ఎద్దేవా చేశారు. రెండో అధికారంలోకి వచ్చే ముందు దళితులకు మూడు ఎకరాల భూమి, రుణమాఫీ, నిరుద్యోగులకు బృతి ఇలా ఎన్నో హామీలు ఇచ్చి విస్మరించాడన్నారు. రాష్ట్రంలో 35లక్షల మంది రైతులు బ్యాంకు రుణాలు ఇబ్బంది పడుతున్నారన్నారు. అదేవిధంగా దరణిలో లోపాలు ఉన్నాయని దీని వల్ల సుమారు 40లక్షల మంది రైతులు దరణితో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ధరణిలో లోపాలు



సవరించాలని హైదరాబాద్‌లో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేసి సూచన చేసినప్పటికి పట్టించుకోవడం లేదన్నారు. కరీంనగర్‌లో ఈ నెల 15న జరిగే రాష్ట్ర అద్యక్షుడు ఈటెల రాజేందర్ పాదయాత్ర ముగింపు బహిరంగ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలపై పోరాడేందుకు కార్యచరణ రూపొందిస్తామన్నారు. రాబోయే ఎన్నికల్లో దేశంలో, రాష్ట్రంలో బిజెపి అధికారం చేపట్టడం ఖాయమన్నారు. ఊసవెల్లి రంగులు మార్చే ముఖ్యమంత్రి కేసిఆర్ హుజురాబాద్ ఉప ఎన్నికల ముందు దళిత బందు అని నాగార్జున సాగర్ ఉప ఎన్నిక ముందు పోడు భూముల సమస్య పరిష్కరిస్తానని, మునుగోడు ఉప ఎన్నిక సందర్భంగా గిరిజన బందు అంటూ ప్రజలను మోసం చేస్తున్నాడన్నారు. రాష్ట్రంలో 17లక్షల దళిత కుటుంబాలు ఉంటే ఎంత మందికి ఇచ్చాడో చెప్పాలన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రజలు కేసిఆర్ ప్రజలు నమ్మకూడదన్నారు. రాష్ట్ర కార్యదర్శి బండారి శృతి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసిఆర్ బీఆర్ఎస్ పేరుతో కొత్త కండువా కప్పుకొని దేశ ప్రజలను మోసం చేయడానికి తయారయ్యాడన్నారు. ఇన్ని రోజులో రాష్ట్ర ప్రజలను నమ్మించి మోసం చేసిన కేసిఆర్‌ను దేశ ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడి మ్యానిఫేస్టిలో లేని పథకాలైన జన్‌ధన్ యోజన్, ఈడబ్ల్యూఎస్ ఆయుష్మాన్ భారతి, ఆవాస్ యోజన లాంటి పథకాల ద్వారా ప్రజలను ఆదుకోవాలనే ఉద్దేశంతో ప్రవేశపెట్టాడన్నారు. ఎన్నికల లబ్ధి పొందడం కోసమే కేసిఆర్ కొత్త నాటకానికి తెర లేపాడన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు రేవూరి ప్రకాష్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీధర్, మాజీ అధ్యక్షుడు ఎడ్ల అశోక్‌రెడ్డి, నెక్కొండ మాజీ ఎంపిపి గటిక అజయ్, మహబూబాబాద్ పార్లమెంట్ ఇంచార్జి సంతోష్‌నాయక్, జిల్లా కార్యదర్శి రేసు శ్రీనివాస్, నియోజకవర్గ కన్వీనర్ వడ్డేపెల్లి నర్సింహరాములు, పట్టణ అద్యక్షుడు బాల్నె జగన్ తదితరులు పాల్గొన్నారు.

## దేశ ప్రజల చూపు బిజెపి వైపు



**నల్లబెల్లి, డిసెంబర్ 10, ప్రభాతవార్త**
అవినీతి లేని పరిపాలన సమర్ధ ప్రణాళికలతో, దేశానికి ముందుకు నడిపిస్తున్న ప్రధాని నరేంద్రమోడి బిజెపి వైపు దేశ ప్రజలు చూస్తున్నారని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి, బండారి శృతి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు నర్సంపేట మాజీ ఎమ్మెల్యే బిజెపి రాష్ట్ర నాయకుడు రేవూరి ప్రకాష్‌రెడ్డి ఆధ్వర్యంలో గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి శృతి సమక్షంలో భారతీయ జనతా పార్టీలో చేరారు. వీరికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిన్న జరిగిన గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల్లో ఏడో సారి అక్కడి ప్రజలు భారతీయ జనతా పార్టీని భలపర్చి నరేంద్రమోడి పాలనను స్వాగతించారని ఈ నేపథ్యంలో దేశ ప్రజలు సైతం బిజెపి వైపు చూస్తున్నారని వారు పేర్కొన్నారు. రాభోయే అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయమని కుటుంబ పాలన కొనసాగిస్తున్న కేసిఆర్ ప్రభుత్వాన్ని గద్దె దింపడమే లక్ష్యంగా ప్రజలు బిజెపిని భలపరుస్తూ పార్టీలో చేరుతున్నారని ఆయన జోశ్యం చెప్పారు. రాష్ట్ర అభివృద్ధి జరగాలంటే అవినీతి లేని భారతీయ జనతా పార్టీతోనే సాధ్యమని వారు పేర్కొన్నారు. అనంతరం శ్రీపతి లక్ష్మయ్య, చిరువూరు కృష్ణ, తంగెళ్ల ప్రభాకర్, బొద్దుల రాజు, కోటగిరి లక్ష్మణస్వామితో పాటు మరికొందరు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జి శ్రీనివాస్, మండల అధ్యక్షుడు రేవూరి నర్సింహారెడ్డి, ప్రధాన కార్యదర్శులు వల్లె రమేష్, బొట్ల పవన్, ఉపాధ్యక్షులు వేముల రాజు, సాయికిరణ్, రాజ్‌కుమార్, నారాయణ, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు ఉపాధి ఆధారిక శిక్షణల ద్వారా స్వయం ఉపాధి పొందవచ్చు



**నర్సంపేట, డిసెంబర్ 10, ప్రభాతవార్త**
మహిళలకు ఉపాధి ఆధారిక శిక్షణల ద్వారా స్వయం ఉపాధి అవకాశాలు మెరుగ్గా ఉంటాయని నర్సంపేట చైర్పర్సన్ గుంటి రజనీకిషన్ అన్నారు. శనివారం ఎఫ్ఎంఎం సాంఘీక సేవా సంస్థ వరంగల్ సహకారంతో నర్సంపేట నెహ్రూ నగర్ నందు ఛాయ సోషల్ సర్వీస్ సొసైటీ సంస్థ ఆధ్వర్యంలో నిరుపేద మహిళలకు ఉచిత మగ్గం శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన మున్సిపాల్ చైర్పర్సన్ గుంటి రజనీకిషన్ మహిళలను ఉద్ధేశించి మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో మహిళలకు ఉపాధి అవకాశలు చాలా తక్కువగా ఉన్నాయని అదేకాకుండా గ్రామీణ ప్రాంతాల్లో మరియు వెనుకబడిన ప్రాంతాల్లో నివసిస్తున్న మహిళలకు సరైన నైపుణ్యతలు, ఉద్యోగ నైపుణ్యతలు, చదువు లేకపోవడం వలన ఉద్యోగ అవకాశాలు లేవని అయితే ఇటువంటి శిక్షణా కార్యక్రమాల ద్వారా మహిళలు నైపుణ్యాన్ని పెంపొందిచుకొని స్వయం ఉపాధి ఎంచుకొని ఆర్థిక ప్రగతిని సాధించవచ్చు అని తెలిపారు. ఈ యొక్క శిక్షణలో భాగంగా మహిళలందరికీ చైర్ పర్సన్ గుంటి రజనీ చేతుల మీదుగా మగ్గం సామగ్రిని ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎఫ్ఎంఎం సాంఘీక సేవా సంస్థ డైరెక్టర్ సిస్టర్ రెజీనా చిన్నప్ప, 18వ వార్డు కౌన్సిలర్ చంద్రమౌళి, 2వ వార్డు కౌన్సిలర్ రాజు, గుంటి కిషన్, ఎఫ్ఎంఎం సాంఘీక సేవా సంస్థ ప్రాజెక్టు అధికారి ఎర్ర శ్రీకాంత్, మేనేజర్ ఎం.అజయ్, కో ఆర్డినేటర్ కే.రవి, ఛాయ సోషల్ సర్వీస్ సొసైటీ సెక్రటరీ కోట డేవిడ్, స్వేచ్ఛ శ్రీ ఎన్జీవో అధ్యక్షులు ఎం. మగ్గం ట్రెనసర్ దార లక్ష్మీతో పాటు శిక్షణ పొందే మహిళలు పాల్గొన్నారు.

## మాదిగ జెఎసి నూతన కమిటి ఎన్నిక



**చెన్నారావుపేట, డిసెంబర్ 10, ప్రభాతవార్త**
మండలంలోని తిమ్మరాయినిపహాడ్ గ్రామంలో శనివారం తెలంగాణ మాదిగ జెఎసి నూతన కమిటిని ఏర్పాటు చేశారు. కమిటి అధ్యక్షులుగా కొమ్ముల కిరణ్ ప్రధాన కార్యదర్శిగా మంద నరేష్, కార్యదర్శిగా మంద చిన్ను, కోశాధికారిగా మినుముల స్వామి, ఉపాధ్యక్షులుగా మంద రాజు, కొమ్మ రాజు, సహాయ కార్యదర్శిగా కొమ్ముల బాలజోజీ, బోదె మధులు ఎన్నికయ్యారు. ఇందుకు నియోజకవర్గ ఇంచార్జి నర్మెట్ట యాదగిరి ముఖ్య అతిథిగా పాల్గొని వారికి నియమాకపు పత్రాలు అందించారు. అలాగే వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కొమ్ముల భాస్కర్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా డివిజన్ ఇంచార్జి మాట్లాడుతూ మాదిగ యువతీ యువకులు ఎల్లప్పుడు ఐక్యతను చాటుకోవాలన్నారు. హక్కుల సాధన, సమస్యల పరిష్కారానికి గ్రామ స్థాయి నుండే ఏకం కావాలన్నారు. అందరి సహకారంతో సంఘం అభివృద్ధికి పాటుపడాలన్నారు. కాగా ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, సలహాదారులు కొమ్ముల కొమురయ్య, చాగంటి జోజి, జన్ను రాజు, మంద పెద్ద రాజు, వడ్లకొండ బాలస్వామి, బాబు, చిన్ను పాల్గొన్నారు.

## కార్మికుల సంక్షేమానికి ప్రత్యేక చట్టాలు ఏర్పాటు చేయాలి

**చెన్నారావుపేట, డిసెంబర్ 10, ప్రభాతవార్త**
శ్రమను నమ్ముకొని జీవించే అసంఘటిత రంగ కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వాలు ప్రత్యేక చట్టాలు తేవాలని ఏఐఎఫ్ఎస్‌టియు న్యూ రాష్ట్ర అద్యక్షుడు మోడెం మల్లేషం అన్నారు. మండలంలోని కోనాపురం గ్రామం లోని గాయత్రి రైస్ మిల్లు హమాలీ కార్మికులు శనివారం ఈ సంఘంలో చేరారు. చిలువేరు రంజిత్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో ప్రభుత్వాలు, పాలకులు మారుతున్న కార్మికుల బ్రతుకులు మాత్రం మారడం లేదన్నారు. ప్రభుత్వాలు కార్పొరేట్ సంస్థలకే సహాయ పడుతున్నాయి తప్పా కార్మికులను మాత్రం పట్టించుకోవడం లేదన్నారు. పగలు రాత్రి అనక కష్టపడే కార్మికులు శ్రమదోపిడికి గురవుతున్నారన్నారు. కార్మికులంతా ఐక్యతను చాటుకొని హక్కుల సాధన, సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించాలన్నారు. ఈ సమావేశంలో హమాలీ కార్మికులు తాండ్ర స్వామి, తాళ్ల రాజు, కన్నం ఏలియా, పసునూటి అనిల్, జన్ను రమేష్, పసునూటి అశోక్, బుర్రి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## సర్వపురం శివారులో జంతు సంరక్షణ కేంద్రం ఏర్పాటు చేయాలి



**నర్సంపేట, డిసెంబర్ 10, ప్రభాతవార్త**
నర్సంపేట మున్సిపాలిటీ పరిధి సర్వపురం శివారు సర్వే నెంబర్ 56 లో ఒక ఎకరం భూమి ఉందని అట్టి భూమిని జంతు సంరక్షణ కేంద్రానికి కేటాయిస్తున్నట్లు నర్సంపేట తాసీల్దార్ 12-11-2021 రోజున ఆర్సి నెంబర్ 1-831-2021 ప్రకారము నర్సంపేట కమిషనర్‌కు సదరు ప్రభుత్వ భూమిని అప్పగించడం జరిగింది. ఇట్టి భూమిలో సంవత్సర కాలం అయినప్పటికీ జంతు సంరక్షణ కేంద్రం ఏర్పాటు చేయకపోగా అట్టి భూమిని రక్షించే ఎలాంటి చర్యలు చేపట్టడం లేదని కమిషనర్‌ని కలిసి అట్టి భూమిలో చుట్టూ ట్రెంచ్ కొట్టి ఫినిషింగ్ చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరారు. నర్సంపేట మున్సిపల్ కమిషనర్ బదులిస్తూ మాకు కాగితంలో కేవలం సర్వే నెంబర్‌తోని పత్రం ఇచ్చారు తప్ప రెవెన్యూ అధికారులు సర్వే చేసి హద్దులు పాతి ఇవ్వలేదని బదులిస్తున్నారని అన్నారు. అట్టి ప్రభుత్వ భూమి అన్యాక్రాంతమయ్యే ప్రమాదం ఉన్నందున మున్సిపాలిటీ అధికారులు రెవెన్యూ అధికారుల సహకారంతో అట్టి భూమిని మున్సిపాలిటీకి వశపరుచుకొని ఫినిషింగ్ చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు టీపీసీసీ సభ్యులు పెండం రామానంద్, పట్టణ అధ్యక్షులు బత్తిని రాజేందర్, మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్, కౌన్సిలర్ ఎలకంటి విజయ్ కుమార్, ముల్కల వినోద సాంబయ్య, ఏర్పు అంజలి, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి తుమ్మల పెల్లి సందీప్, కోల చరణ్, పంబి వంశీ పాల్గొన్నారు.

## చెన్నారావుపేటలో సెమీ క్రిస్మస్ వేడుకలు

**చెన్నారావుపేట, డిసెంబర్ 10, ప్రభాతవార్త**
మండల కేంద్రం చెన్నారావుపేటలో శనివారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక పరిశుద్ధ యహోవా దేవాలయంలో హైదరాబాద్‌కు చెందిన క్రీస్తు కృప మందిరం ఫాస్టర్ బత్తిని అశోక్‌గౌడ్, శాపూర్ యూత్ సెక్రటరి ఆకుల కీర్తికుమార్‌గౌడ్ క్రిస్మస్ అందించారు. అలాగే చిన్నారులు వేసిన నృత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో ఫాస్టేట్ చైర్మన్ సహోదర్, పాస్టేట్ ప్రెసిబ్యూటర్ ఆకుల ఉదయ్‌కుమార్, గ్రూప్ సెక్రటరి ఆకుల అశోక్, పాస్టేట్ సెక్రటరి గోపు శ్రీనివాస్, ట్రెజరర్ బండారి బిక్షపతి, గంట రవీందర్, గట్ల హనోక్, శంకేషి రంజిత్, గాండ్ల అరుణ్, గాండ్ల మంజుల, సుభాషిణి తదితరులు పాల్గొన్నారు.




## గట్టమ్మ దేవరకు ప్రభుత్వం రూ.5 కోట్లు కేటాయించాలి

### నాయకపోడ్ జిల్లా అధ్యక్షులు కొత్త సురేందర్

*ములుగు, డిసెంబర్ 10, (ప్రభాతవార్త) :*

ములుగు గట్టమ్మ దేవరకు రాష్ట్ర ప్రభుత్వం రూ. 5 కోట్లు కేటాయించాలని ఆదివాసీ నాయకపోడు ములుగు జిల్లా అధ్యక్షులు కొత్త సురేందర్ అన్నారు. జిల్లా కేంద్రంలో గట్టమ్మ ప్రధానపూజారి కొత్త సదయ్య ఆధ్వర్యంలో పూజారులు నాయకపోడు కమిటీ హాలులో శనివారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సురేందర్ మాట్లాడుతూ మాట్లాడుతూ గత 50 సంవత్సరాల నుండి మా తాతల తరం నాటి నుండి నేటి వరకు కూడా గట్టమ్మ పూజారులుగా ఆదివాసీ నాయకపోడు కులస్తులం వ్యవహరిస్తూ నిరంతరం 24 గంటలు అమ్మవారి సేవలో నిమగ్నమై పనిచేస్తూ ఉంటారని తెలిపారు. ఆసియా ఖండంలోనే అతిపెద్ద జాతరైన మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర వెళ్లే భక్తులు ములుగు గట్టమ్మను దర్శించుకోవడం జరుగుతుందని అన్నారు. అలాంటి గట్టమ్మ జాతరకు ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తుందని అన్నారు. త్వరలో జరిగే మినీ మేడారం జాతరకు కోటి మంది భక్తులు వస్తారని బడ్జెట్‌లో ఐదు కోట్లు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఆదివాసీ నాయకపోడు జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి అరిగెల సుమతి, గట్టమ్మ ప్రధాన పూజారి ఆకుల సమ్మయ్య, కొత్త సారయ్య, అరిగెల సాంబయ్య, కొత్త రమేష్, మండల అర్జయ్య, మండవు నరేష్, కొత్త వెంకటేష్, అరిగెల సంజీవ, మొట్లపల్లి మల్లయ్య, సంతోష్, అచ్చరాజు, చిర్రా మహేందర్, అరిగెల పూర్ణచందర్, లక్ష్మీ, నీల, లసుమమ్మ, అరుణ, సారమ్మ, రవి, రాములు పాల్గొన్నారు.



## మధ్య దళారులు లేని సంక్షేమ పథకాలు

### రూ.1.20 కోట్లు కళ్యాణలక్ష్మీ చెక్కులు పంపిణీ

### ములుగు జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్

*ములుగు, డిసెంబర్ 10, (ప్రభాతవార్త) :*

మధ్య దళారులు లేని సంక్షేమ పథకాలు తెలంగాణ ప్రభుత్వంలో లబ్ధిదారులకు అందజేస్తుందని ములుగు జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్ అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో స్థానిక ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మీ మరియు షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం శనివారం జరిగింది. ఈ కార్య క్రమంలో స్థానిక ఎమ్మెల్యే ధనసరి అనసూయ, గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ లతో కలిసి జడ్పీ చైర్మన్ లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పేదింటి ఆడపడుచుల వివాహాలకు తన వంతు సహాయంగా ఒక లక్ష రూపాయలు అందిస్తూ వారి కుటుంబాలలో వెలుగులు నింపేందుకే సిఎం కేసిఆర్ ఈ పథకాన్ని ప్రవేశపెట్టారని అన్నారు. ఈ పథకం దేశంలో ఎక్కడా లేదని కేవలం తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసిఆర్ పాలనలోనే సాధ్యమైందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా 119 మంది లబ్ధిదారుల కుటుంబాలకు కోటి ఇరవై లక్షల రూపాయల చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసీల్దార్ సత్యనారాయణ స్వామి, ఎంపీడీఓ ఇక్బాల్, ఎంపీటీసీలు పోరిక విజయ రాం నాయక్, గొర్రె సమ్మయ్య, స్వామి రావు, మాచర్ల ప్రభాకర్, ఆరేందుల రాధిక కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## సైన్ రైజర్స్ విద్యార్థులకు సిస్మోగ్రాఫ్‌లో మొదటి బహుమతి

### విద్యార్థులను అభినందించిన డీఈఓ జి.పాణిని

### సన్ రైజర్స్ స్కూల్ కరస్పాండెంట్ పెట్టెం రాజు

*ములుగు, డిసెంబర్ 10, (ప్రభాతవార్త) :*

ములుగు జిల్లా కేంద్రంలోని బండారుపల్లి మోడల్ స్కూల్ వేదికగా జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో మూడు రోజులు పాటు నిర్వహించిన 50వ జిల్లా స్థాయి నేషనల్ సైన్స్, మాథ్స్, ఎన్విరాన్‌మెంట్ ఎగ్జిబిషన్ లో ములుగు పట్టణానికి చెందిన సన్ రైజర్స్ హైస్కూలు కు చెందిన విద్యార్థి టి. యశ్వంత్ రావు, ఎస్. తులసీ రాములు అడ్వాన్స్ ఇన్నర్వేషన్ అండ్ టెక్నాలజీ జూనియర్ విభాగంలో సిస్మోగ్రాఫ్‌కు మొదటి బహుమతి సాధించారు. వీరు త్వరలో జరుగబోయే రాష్ట్ర స్థాయి సైన్స్ ఫెయిర్‌లో పాల్గొనడం జరుగుతుందని కరస్పాండెంట్ పెట్టెం రాజు తెలిపారు. తమ ప్రతిభను చాటి మొదటి బహుమతిని గెలుపొందిన విద్యార్థులకు, గైడ్ టీచర్స్ ఎం. శ్రీనివాస్, ఎస్.డి ఇమ్రాన్, ఈ. స్వామిలకు డీఈఓ జి.పాణిని, జిల్లా సైన్స్ అధికారి అప్పని జయదేవ్‌ల చేతుల మీదుగా బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సన్ రైజర్స్ పాఠశాల ప్రిన్సిపాల్ పెట్టెం రాజు, వైస్ ప్రిన్సిపాల్ బల్లుగి జనార్ధన్ పాల్గొన్నారు. కాగా బహుమతి గెలుపొందిన విద్యార్థులను, గైడ్ టీచర్లను కరస్పాండెంట్ రాజు అభినందించారు.



## బిఆర్ఎస్ ఆవిర్భావానికి హాజరైన పల్ల బుచ్చయ్య

### కేసిఆర్ పథకాలు ఇక దేశవ్యాప్తంగా

### రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షులు

*ములుగు, డిసెంబర్ 10, (ప్రభాతవార్త) :*

భారత రాష్ట్ర సమితి పార్టీ ఆవిర్భావ వేడుకలకు ములుగు జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షులు పల్ల బుచ్చయ్య, వరంగల్ జిల్లా అధ్యక్షులు బిక్షపతులు శుక్రవారం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న రోజుల్లో సిఎం కేసిఆర్ దేశంలో తనకంటూ ఒక మార్పును సాధిస్తారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రవేశపెట్టిన పథకాలను దేశవ్యాప్తంగా అమలు చేసి నిరుపేద ప్రజలను అన్ని వర్గాల ప్రజలను ఆదుకుంటారని తెలిపారు. టిఆర్ఎస్ పార్టీ నేటి నుండి బిఆర్ఎస్ పార్టీగా ఆవిర్భావించిందని, కేసిఆర్ వెన్నంటి తెలంగాణ ప్రజలతో పాటు దేశవ్యాప్తంగా ప్రజలు ఉండనున్నారని ఆయన పేర్కొన్నారు. రైతు బంధు, రైతు బీమా, కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్, కేసిఆర్ కిట్ వంటి పలు పథకాలను దేశంలో ప్రవేశపెట్టి ప్రజల మన్ననలు పొందుతారని ఆయన వివరించారు. ఆయన వెంట టిఆర్ఎస్ సీనియర్ నాయకులు కావేరి చిన్న కృష్ణ, చింతగూడెం సర్పంచ్ దుర్గం నారాయణ తదితరులు పాల్గొన్నారు.




## బిజెపి నుండి బిఆర్ఎస్‌లో 100 మంది చేరిక

### గులాబీ కండువా కప్పి ఆహ్వానించిన జడ్పీ చైర్మన్

*ములుగు, డిసెంబర్ 10, (ప్రభాతవార్త) :*

ములుగు జడ్పీ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కుసుమ జగదీశ్వర్ ఆధ్వర్యంలో బిజెపి లీగల్ సెల్ కన్వీనర్ కొండి రవీందర్ బిఆర్ఎస్ పార్టీలో శనివారం చేరారు. బిజెపి పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు వివిధ ప్రాంతాలకు చెందిన వారు సుమారు 100 బిజెపి నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరినట్లు ఆ పార్టీ వర్గాలు తెలిపాయి. పార్టీ లో చేరిన వారిని జడ్పీ చైర్మన్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో కేంద్ర ప్రభుత్వం ఫెడరల్ స్ఫూర్తికి భిన్నంగా పాలన నడుపుతుందని అన్నారు. తెలంగాణలోని పథకాలను దేశవ్యాప్తంగా ప్రవేశపెట్టి దేశానికి ఒక సుపరిపాలన అందించాలనే ఉద్దేశ్యంతో సిఎం కేసిఆర్ బిఆర్ఎస్ ను ప్రవేశపెట్టారని తెలిపారు. కేసిఆర్ రాక దేశానికి రాక బిఆర్ఎస్ పార్టీలోకి బిజెపి నాయకులు చేరుతున్నారని అన్నారు. రాబోవు రోజుల్లో ములుగు నియోజకవర్గంలో వివిధ పార్టీల నుండి బిఆర్ఎస్‌లో పలువురు చేరనున్నారని ఆయన తెలిపారు. పార్టీలో చేరిన వారిలో కందగట్ల భాస్కర్, చిట్యాల రాజేందర్, క్యాతం రమేష్, సదానందం, రామ్మూర్తి, వసంత, కల్పన, విజయ, వనమాల, లక్ష్మమ్మ, సరోజన ఉన్నారు.



## తెలంగాణలో రాబోయే ఎన్నికలలో బీజేపీ జెండా ఎగరడం ఖాయం

### రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు మంజులా రెడ్డి

*ఏటూర్‌నాగారం, డిసెంబర్ 10, (ప్రభాతవార్త):*

తెలంగాణ రాష్ట్రంలో రాబోయే ఎన్నికలలో భారతీయ జనతాపార్టీ జెండా ఎగరడం ఖాయమని బీజేపీ రాష్ట్ర మహిళా మోర్చా కార్యవర్గ సభ్యురాలు మంజులారెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో బీజేపీ పార్టీ జిల్లా మహిళా మోర్చ కార్యకవర్గ సమావేశం జిల్లా కార్యదర్శి ఈక మహాలక్ష్మీ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన మంజులారెడ్డి మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు ఎంతగానో దోహదపడుతున్నాయని, అందుకే గుజరాత్‌లో ప్రజలు మళ్లీ బీజేపీకి అత్యధిక మెజార్టీతో పట్టం కట్టారని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. తెలంగాణలో కేసీఆర్ మాటలు ఎవరు వినే స్థితిలో లేరనిఅన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి జనగం సమ్మక్క, బాసాని సగుణ, మండల అధ్యక్షురాలు పలక గంగ, నిర్మల, వాజేడు మహిళా మోర్చ మండల అధ్యక్షురాలు పార్వతి, కన్నాయిగూడెం మహిళా మోర్చ మండల అధ్యక్షురాలు సంప్రీత, గోవిందరావు పేట మహిళా మోర్చ మండల అధ్యక్షురాలు రమాదేవి,సుమలత, నాగమణి, రజని తదితరులు పాల్గొన్నారు.



## మావోయిస్టులకు ఆశ్రయం కల్పించవద్దు

### ములుగు సిఐ మేకల రంజిత్ కుమార్

ములుగు, డిసెంబర్ 10, ప్రభాతవార్త : ప్రజలు మావోయిస్టులకు, అనుమానిత వ్యక్తులకు, గుర్తు తెలియని వ్యక్తులకు ఆశ్రయం కల్పించవద్దని ములుగు సిఐ మేకల రంజిత్ కుమార్ అన్నారు. ములుగు సర్కిల్ ఇన్స్‌పెక్టర్ కార్యాలయంలో ఆయన శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మారుమూల ప్రాంతాల అభివృద్ధికి ఆటంకం కల్పిస్తూ అమాయక ప్రజలను ఇన్ఫార్మర్ నెపంతో హతమారుస్తున్నారని తెలిపారు. మావోయిస్టులను గ్రామాలలోకి రానివ్వద్దని, వారి ఆచూకి తెలిస్తే పోలీసులకు సమాచారం అందించాలని ఆయన పేర్కొన్నారు. ప్రజల అభివృద్ధిని అడ్డుకొని అమాయక ప్రజలను హతమారుస్తున్న మావోయిస్టు నక్సల్స్‌ను గ్రామాల్లోకి రానివ్వద్దని ఆయన పిలుపునిచ్చారు. అసాంఘిక శక్తులకు, మావోయిస్టులకు ఆశ్రయం కల్పిస్తే వారు కూడా శిక్షార్హులవుతారని ఆయన హెచ్చరించారు.



# దొరల భూములకు పట్టాలు ఇప్పిస్తారా..లేదా...?

## 100సంవత్సరాల నుండి సాగుకే పరిమితమేనా..ఏమైనా ప్రతిఫలం పొందేనా?

### పట్టాలు పంపిణీ చేయాలని బాధిత రైతుల వేడుకోలు

### ప్రభుత్వ పథకాలకు అనర్హులం అవుతున్నట్లు వెల్లడి

### అధికారుల దృష్టికి తీసుకెల్లినా ఎలాంటి ప్రయోజనం లేదు

**రేగొండ, డిసెంబర్ 10, ప్రభాతవార్త**

ఘో(గో)రి కొత్తపల్లి కేంద్రంగా చేసుకొని గత వంద సంవత్సరాల క్రితం మహమ్మద్ ఇమామ్ ఘోరీ, వీరి కుమారుడు ఆజం ఘోరీ వారి కుమారుడు సులేమాన్ ఘోరీ, జమ్‌షెడ్ బేగంలు పరిపాలించారు. అప్పటి నుండి ఇప్పటి వరకూ కూడా ఘోరీ గొత్తపల్లి శివారులోని భూములు 200ఎకరాలు, కోనరావుపేట శివారులో 500ఎకరాలు, జమ్‌షేడ్ బేగ్‌పేటలో 400ఎకరాలు, నిజాంపల్లి ప్రాంతంలో 1100ఎకరాలు వ్యవసాయ భూములకు సంబంధించిన రైతులకు పట్టాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రైతులకు పట్టాలు లేక ప్రభుత్వ సంక్షేమ పథకాలు అయినా బ్యాంకు రుణాలు, రైతుబంధుకు అనర్హులుగా మిగులుతున్నారు. సాగులో ఉన్న వ్యవసాయ భూములకు పట్టాలు ఇవ్వక పోవడం వల్ల రైతులు అవేదన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని వందల సంవత్సరాలుగా సమస్య ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్లుగా ఉంది. ఘో(గో)రి కొత్తపల్లి రెవెన్యూ గ్రామ పరిధిలో నిజాంపల్లి, గంఆధీనగర్, కోనరావుపేట రెవెన్యూ గ్రామ పరిధిలో కోనరావుపేట, కొత్తపల్లి కోనరావుపేట క్రాస్, అబ్బాపురం శివారు గ్రామాల రైతులకు వ్యవసాయ భూములు ఉంటాయి. జమ్‌షేడ్ బేగ్‌పేట, రాజక్కపల్లి, బలయ్యపల్లి, హన్మకొండ జిల్లా వాయంపేట మండలం కొప్పుల గ్రామాలకు చెందిన రైతులు కాస్తు చేసుకొని జవీనం సాగిస్తున్నారు. ఘోరీ కొత్తపల్లిలోని బొక్కి చెరువు, కోనరావుపేటలోని యాసిన్ సాగర్ చెరువు, కొండాయి చెరువు, నిజాంపల్లిలో రెడ్డి పెద్ద చెరువులు నిర్మించారు. ఇక్కడి గ్రామాల ప్రజలతో అభివృద్ధి చేశారు. 2014సంవత్సరంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రథమ కలెక్టర్ ఆకునూరి మురళి గోరి కొత్తపల్లి గ్రామంలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి సమస్య పరిష్కారం కోసం గ్రామాల వారీగా కమిటీలు వేశారు. అట్లాగే ఆర్డీఓ కలెక్టర్ ఆకునూరి మురళి ఆదేశాలనుసారం ఫామ్ 10 ప్రకారం ఎకరానికి రూ.2వేల చొప్పున వసూలు చేసి ఆర్డీఓ కలెక్టర్ ఖాతాలో జమ చేశారు. అయినప్పటికీ ఈభూసమస్య పరిష్కారానికి నోచుకోలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. అప్పటీ శాసనసభ్యులు, ప్రస్తుత ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారికి ఈబూమస్య ప్రస్తుత భూపాలపల్లి ఎమెమల్యే గండ్ర వెంకటరమణా రెడ్డికి పలుమార్లు ఇట్టి విషయాన్ని దృష్టికి తీసుకెళ్లిన ఎలాంటి ప్రయోజనం లేదని ప్రజలు వాపోతున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి, ఘోరీ కొత్తపల్లి శివార్లలోని వ్యవసాయ భూములకు పట్టాలు పంపిణీ



చేయాలని ఈప్రాంత ప్రజలు, రైతుల చిరకాల వాంఛ.

**పట్టాలు పంపిణీ చేయాలి..**

**తుమ్మర్లపల్లి ఓమాజీ : గోరి కొత్తపల్లి**

ఘెరీ కొత్తపల్లి, కోనరావుపేట, జమ్షెడ్‌బేగ్‌పేట రెవెన్యూ గ్రామాల పరిధిలో వ్యవసాయ భూములకు, షెడ్యూల్డ్ కులాలకు చెందిన అసైన్డ్ భూములకు పట్టాలు ఇవ్వాలి. కొన్ని దవాబ్దాలుగా సాగు చేసుకొని జీవిస్తున్నారు. షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, బీసీలు, తాత ముత్తాతల నుండి వెట్టిచాకిరి చేసేవారు. ఘోరీ సాహెబ్‌లు సేరు మీదే భూములకు పట్టాలు ఉండడంతో రైతులు కాస్తులో ఉన్న పట్టాలు లేకపోవడం వల్ల రైతులకు సంక్షేమ పథకాలైన రైతుబంధు రుణాలు బ్యాంక్ అధికారులు ఇవ్వడం లేదు. ఇప్పటికి అయిన జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్, రెవెన్యూ అధికారులు, స్థానిక ఎమ్మెల్యే స్పందించి భూములకు పట్టాలు ఇవ్వాలి.

**పేరుకే భూమి..ఎలాంటి ఆధారాలు లేవు...**

**జోరు సుదర్శన్ : గ్రామస్థుడు**

నేను గత 48సంవత్సరాల నుండి వ్యవసాయం చేస్తున్నాను. బ్యాంకుల్లో ఎలాంటి రుణాలు తీసుకోలేదు. నేను సాగు చేసేటువంటి వ్యవసాయ భూమి నాలుగు ఎకరాలు ఉంది, కానీ పట్టా కాలంలో సులేమాన్ ఘోరీ ఉండటం వల్ల నాకు పట్టా కాలేదు. దీనికి ప్రభుత్వం స్పందించి తక్షణమే నాపేరు మీద పట్టా చేయవలసిందిగా ఆవేదన వ్యక్తం చేస్తున్నాం.



**ప్రభుత్వ పథకాలకు అనర్హులం..**

**అక్కల రాజమౌళి : నిజాంపల్లి**

మాకు ఉన్నటువంటి భూముల్లో గత 68సంవత్సరాల నుండి సాగు చేస్తున్నాము. భూముల మీద సులేమాన్ ఘోరీ పట్టాలు ఉండడం వల్ల మాకు ఎలాంటి రుణాలు, పథకాలు గాని వర్తింపజేస్తలేరు. కావున ఇట్టి విషయాన్ని తక్షణమే ప్రభుత్వం స్పందించి మాకు తగిన న్యాయం చేయాలని ఆవేదన వ్యక్తం చేస్తున్నాం.

**అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి ప్రయోజనన లేకుండా పోతుంది..**



**వనపర్తి శ్రీనివాస్ : గాంధీనగర్**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొదటి కలెక్టర్ ఆకునూరి మురళి గ్రామాల వారీగా కమిటీలు వేయడం జరిగింది. కమిటీ సభ్యులు అందరం కలిసి పలుమార్లు ఎమ్మార్వో, ఆర్డీఓ, అప్పటి కలెక్టర్ ఆకునూరి మురళి, అప్పటి తెలంగాణ రాష్ట్ర తొలి స్పీకర్, ప్రస్తుత ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనచారి దృష్టికి తీసుకెళ్లిన ఎలాంటి ప్రయోజనం లేదని వివరించారు. ఈసమస్య గత వందల సంవత్సరాల నుండి వెంటాడుతుంది. ఇప్పటికైనా ప్రభుత్వం ఈసమస్యలపై దృష్టి సారించి సమస్యలను పరిష్కరించి రైతులను ఆదుకోవాలి.

# అటవీ హక్కు పత్రాలు ఇచ్చేంతవరకు పోరాటం

## దుప్పట్లు పంపిణి చేసిన ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క



**గంగారం, డిసెంబర్ 10, ప్రభాతవార్త**

నిరుపేద గిరిజన గిరిజనేతర రైతాంగం తరతరాలుగా సాగు చేసుకుంటున్న పోడు భూములకు ప్రభుత్వం హక్కు పత్రాలు ఇచ్చేంత వరకు కాంగ్రెస్ పార్టీ పోరాటాలు చేస్తుందని ములుగు ఎమ్మెల్యే, ఎఐసిసి నాయకురాలు డాక్టర్ ధనసరి సీతక్క అన్నారు. మండలంలోని మామిడిగూడెం, దుబ్బగూడెం, తాళ్లగుంపు గ్రామాలలో శనివారం 860 కుటుంబాలకు ఎమ్మెల్యే తన స్వంత ఖర్చుతో దుప్పట్లు పంపిణి చేసారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాలలో సీతక్క మాట్లాడుతూ చలి తీవ్రత ఎక్కువగా ఉన్నందున ప్రజలు అ ప్రమత్తంగా, జాగ్రత్తగా వ్యవహరించాలని అన్నారు. తనను ఆదరించి అకు ్కన చేర్చుకుంటున్న ఈ ప్రాంత ప్రజలకు సేవలందించడం తన భాధ్యత అన్నారు. భవిశ్యత్తులో కూడా తన సేవా కార్యక్రమాలను ఇలాగే కొనసాగిస్తానన్నారు. పేద ప్రజలకు కాంగ్రెస్‌పార్టీ ఎప్పటికీ అండగా ఉంటుందన్నారు. పోడు భూముల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీయడం జరుగుతున్నదన్నారు. తాళ్ల గుంపుకు చెందిన 20 మంది వివిధ పార్టీలకు రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి కండువాలు కప్పి సీతక్క పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సువర్ణపాక సరోజనజగ్గారావు, జెడ్పీటీసి ఈసం రమసురేష్, జాడి వెంకటేశ్వర్లు, కొంపెల్లి శ్రీనివాసరెడ్డి, వైస్‌ఎంపిపి ముడిగవీరభద్రపోతయ్య, ఎంపిటిసి రాజుతో పాటు పలువురు సర్పంచ్‌లు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఆత్మరక్షణకు కరాటే దోహదం..

## విక్టరీ షోటోకాన్ కరాటే ఇండియా చీఫ్ మల్లికార్జున్‌గౌడ్



**జనగామ టౌన్, డిసెంబరు10 ప్రభాతవార్త :**

ఆత్మరక్షణకు కరాటే ఎంతగానో ఉపయోగపడుతుందని, కరాటే విద్యలో ప్రావీణ్యం పొంది దేశరక్షణకు యువత నడుం భిగించాలని విక్టరీ షోటోకాన్ కరాటే అకాడమి ఇండియా చీఫ్ రంగు మల్లికార్జున్‌గౌడ్ అన్నారు. శనివారం మల్లాపూర్‌లోని అకాడమి స్టేట్ ఆఫీస్‌లో జరిగిన బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్‌లో జనగామకు చెందిన విక్టరీ షోటోకాన్ కరాటే అకాడమీ మాస్టర్ ఓరుగంటి సంతోష్‌కుమార్ వద్ద శిక్షణ పొందిన విద్యార్థులకు పలు విభాగాలలో అర్హత పరీక్షలు నిర్వహించి ప్రావీణ్యం పొందిన విద్యార్థులకు బెల్టులు, సర్టిఫికెట్లను అందచేశారు. అభిషేక్ పర్పుల్ బెల్ట్, అక్షిత్ మణివర్ధన్ బ్లూబెల్ట్, చంద్రహాస్, రాజు, నిక్షిత్, మణివర్ధన్, శ్రీధర్మశాస్త్ర గ్రీన్‌బెల్టులు సాధించగా ప్రణయ్, స్వప్నిల్, బన్ని, మణి, వైష్ణవి, మణ్విత, స్రవంతి, భవ్య, మణ్విత, మణి బుద్విక్, మణి రణధీర్, సాకేత్, విరాట్, ఆరెంజ్ బెల్టులు, చాణక్య ఎల్లోబెల్టు సాధించారు. బెల్టులు సాధించిన విద్యార్థులను అకాడమీ జనగామ జిల్లా చైర్మన్ గాడిపల్లి ప్రేమలతారెడ్డి, మాస్టర్‌సంతోష్, పట్టణ ప్రముఖులు అభినందించారు.

# చెన్నారావుపేటలో

# గుట్టు చప్పడుగా సాగుతున్న భూదందా

**చెన్నారావుపేట, డిసెంబర్ 10, ప్రభాతవార్త**

గ్రామ పంచాయతీకి దరఖాస్తు చేసుకొని ప్రభుత్వ అనుమతితో రెవిన్యూ నియమ నిబంధనల ప్రకారం సాగాల్సిన భూముల విక్రయాలు మండల కేంద్రం చెన్నారావుపేటలో మాత్రం అందుకు బిన్నంగా కొనసాగుతున్నాయి. రెండు సీజన్లల్లో వరిపంటలు సాగయ్యే పంట భూములను కుల్లుగుత్తగా కొన్న దళారులు వాటిపై కన్నేసి గుట్టు చప్పుడుగా ప్లాట్ల విక్రయం కొనసాగిస్తున్నారు. ఎక్కడ హద్దులు కాని, రిజిస్ట్రేషన్లు కాని చేపట్టక రియల్ వ్యాపారులు కోట్లాది రూపాయల విలువ చేసే విలువ కలిగిన ప్రభుత్వ అసైన్డ్ భూమిని కబ్జా చేస్తుండగా కూత వేటు దూరంలో ఉన్న రెవిన్యూ అధికారులు మాత్రం దీనిపై దృష్టి సారించకపోవడం సర్వత్రా విమర్శలు లేవనెత్తుతున్నాయి.

**గుట్టుచప్పుడుగా విక్రయాలు....**

కాగా చెన్నారావుపేట గ్రామ పరిధిలో నెక్కొండ ప్రధాన రహదారి చెంతనే పోలీస్టేషన్ సమీపంలో గతంలో సుమారు రెండున్నర ఎకరాల పంట భూములను రైతులు సాగు చేసుకుంటున్నారు. అట్టి భూములపై కన్నేసిన కొంతమంది బడా వ్యాపారులు వాటిపై కన్నేసి రంగంలో దిగారు. సుమారు ఏడాది కాలం నుండి గుట్టుచప్పుడుగా భూ దందాను కొనసాగిస్తున్నారు. మొత్తం రెండున్నరక ఎకరాల్లో సుమారు 34 ప్లాట్లను ఏర్పాటు చేసి ఒక్కో ప్లాటుకు లక్షలాది రూపాయలు ఖరీదు చూసి రాత్రికి రాత్రే తమ కార్యాకలాపాలను కొనసాగిస్తున్నారు.

**15గుంటల అసైన్డ్ భూమి మాయం....**

కాగా సర్వే నెంబర్ 293/1, 293/2తో పాటు 365 సర్వే నెంబర్లలో 15గుంటల అసైన్డ్ భూమి ఉన్నట్లు తెలుస్తోంది. సదరు వ్యక్తులు వారి ప్లాట్ల విక్రయంలో స్థలాన్ని వదిలిపెట్టాల్సి పోయి యదేచ్చగా ఆక్రమించుకుంటున్నారు. ఇందుకు సంబందించిన దరణి పోర్టల్‌లో తెలుస్తోంది.

**అనుమతి లేకుండానే విక్రయాలు....**

కాగా ఎవరైనా వ్యక్తులు వెంచర్లు చేయాల్సి వస్తే సంబందిత గ్రామ పంచాయతీ కానీ ప్రభుత్వానికి తగు పత్రాలు సమర్పించి అనుమతి పొందాల్సి ఉంటుంది. అలాంటిది అదేమి లేకుండానే ఈ రియల్ ముటా నిబంధనలు తుంగలలో తొక్కి భూముల విక్రయాలు కొనసాగిస్తున్నారు. కనీసం నాలా పర్మిషన్ కానీ, మరే ఆధారాలు కాని లేకుండా పోయాయి.

**గతంలో కొన్నిటికి గుట్టుచప్పుడుగా రిజిస్ట్రేషన్లు....**

కాగా సదరు వ్యక్తులు గతంలో కొన్ని ప్లాట్లకు గుట్టుచప్పుడుగా రిజిస్ట్రేషన్లు చేసినట్లు తెలుస్తోంది. ప్రధాన రహదారికి చెంతనే కొనుగోలు చేసిన వారికి స్థానిక రెవిన్యూ కార్యాలయంలో ఒక్కొక్కరికి మూడు గుంటల చొప్పున రిజిస్ట్రేషన్లు చేయించినట్లు పలువురు పేర్కొంటున్నారు. పట్టాలు ఉన్నాయని వాటినే ఆధారంగా చేసుకున్న రెవిన్యూ అధికారులు రిజిస్ట్రేషన్లు చేయడం పట్ల అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. పట్టా భూముల పేరుమీదా ప్లాట్లు విక్రయించడం పట్ల పలువురు ఆరోపిస్తున్నారు. కేవలం రోడ్డు వైపున రిజిస్ట్రేషన్లు కాగా మరికొన్ని నిలిచిపోయాయంటున్నారు.

**కార్యాలయానికి కూతవేటు దూరంలో భూదందా....**

కాగా రెవిన్యూ కార్యాలయానికి కూతవేటు దూరంలోనే భూ దందా కొనసాగుతుందని పలువురు ఆరోపిస్తున్నారు. అసైన్డ్ భూమిని వదిలి పెట్టాల్సి పోయి పలువురు వ్యక్తులు భూదందాకు పాల్పడుతున్నారన్నారు. కోట్లాది రూపాయల విలువైన భూమి పలహారం లాగా పంచుకుంటున్నారన్నారు. ఈ తతంగం కొద్ది రోజుల నుండి యదేచ్చగా సాగుతున్నా సంబందిత అధికారులు దృష్టి సారించకపోవడం పట్ల పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అసైన్డ్ భూములను గుర్తించేందుకు సర్వే చేపట్టాల్సిన రెవిన్యూ అధికారులు ఏ ఒక్క రోజు కూడా అక్కడికి వెళ్లక పోవడం పట్ల పలువురు విమర్శలు వ్యక్తం చేస్తున్నారు. కేవలం కాగితాల్లోనే కొనసాగుతున్న రియల్ వ్యాపారం కోట్లకు పడగలెత్తుతుందంటున్నారు. అసైన్డ్ భూములను కాపాడాల్సిన అధికారులు ఇలా నిర్లక్ష్యం చేయడం సరికాదంటున్నారు. ఇప్పటికైనా సంబందిత అధికారులు స్పందించి విచారణ చేపట్టి రియల్ దందా వ్యాపారులపై చర్యలు తీసుకొని అసైన్డ్ భూములను కాపాడాలని పలువురు కోరుతున్నారు.

**గ్రామ పంచాయతి అనుమతి లేదు....**

**- సర్పంచ్...**

గ్రామపంచాయతీ అనుమతి లేకుండానే భూ దందా కొనసాగిస్తున్నారని సర్పంచ్ కుండె మల్లయ్య ప్రభాతవార్తతో పేర్కొన్నారు. హద్దులు ఏర్పాటు చేయక ప్లాట్లు విక్రయించడం విడ్డూరంగా ఉందన్నారు. కాగా ఇదే విషయంపై ప్రభాతవార్త స్థానిక తహసీల్దార్ బన్సీలాల్ ప్రభాతవార్తతో మాట్లాడుతూ దీనిపై విచారణ చేపట్టి తగిన చర్యలు తీసుకుంటామన్నారు.



# హుస్నాబాద్ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన దళిత సంఘం నాయకులు

**భీమదేవరపల్లి ప్రభాతవార్త డిసెంబర్ 10:** భీమదేవరపల్లి దళిత సంఘం నాయకులు హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్ బాబు కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. శనివారం రోజున హున్నబాద్ ఎమ్మెల్యే తన నివాస గృహంలో భీమదేవరపల్లి దళిత సంఘం నాయకులు డ్యాగల సారయ్య ఆధ్వర్యంలో భీమ్ కళ్యాణ మండప నిర్మాణానికి రెండు ఎకరాల స్థలాన్ని నేర్పరిచి ప్రభుత్వ నిధులతో నిర్మించాలని గతంలో ఎమ్మెల్యే సతీష్ బాబును జడ్పి చైర్మన్ సుధీర్‌కుమార్ జడ్పిటిసి వంగ రవి మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందించగా ఈ ముగ్గురు ప్రజా ప్రతినిధులు సానుకూలంగా స్పందించి భీమదేవరపల్లి మండల తాసాల్దార్ అధికారికి తెలుపడంతో ఎమ్మెల్యే సతీష్ బాబు కు జెడ్పీ చైర్మన్ సుధీర్ కు జడ్పిటిసి వంగ రవి ఆధ్వర్యంలో ప్రత్యేక కృతజ్ఞతలు



తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల దళిద సంఘ నాయకులు ప్రజా ప్రతినిధులు సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# జి.టి.ఎ కార్యవర్గ విస్తృత స్థాయి సమావేశం

### జిల్లా అధ్యక్షుడు తాళ్ళపల్లి ప్రకాశ్‌గౌడ్

ప్రభాతవార్త, పోచమ్మైదాన్: గ్రేటర్ వరంగల్ మహానగరం ప్రతాప్ నగర్‌లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో జిటిఎ కార్యవర్గ విస్తృత స్తాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిదులుగా జటిఎ రాష్ట్ర అద్యక్షులు కాసం ప్రభాకర్, ప్రధానకార్యదర్శి మోరోజు బ్రహ్మాచారి, అసోసియేట్ ప్రసిడెంట్ దశరథ్, హైదరాబాద్ జిల్లా అద్యక్షుడు రమేష్ గౌడ్, జిల్లా ప్రదానకార్యదర్శి గిరివర్ధన్, పలు జిల్లాల అద్యక్షులు కార్యదర్శులు పాల్గొన్నారు. ఈ సందర్బంగా డాక్టర్ దుర్గం రవిని రాష్ట్ర ఉపాద్యక్షులుగా వరంగల్ జిల్లా అద్యక్షుడుగా తాళపల్లి ప్రకాశ్ గౌడ్, వరంగల్ జిల్లా ప్రధానకార్యదర్శిగా పబ్బోజు వీరాచారి, కోశాదికారిగా దుబ్బాక రాములు వీరితో పాటు గౌరవ అద్యక్షులుగా పి బుచ్చి రెడ్డి, ఉపాద్యక్షులుగా ముస్నా వెంకటేశ్వర్లు, గులాబ సింగ్, అసోసియేట్ అద్యక్షులుగా బిల్లా కోటేశ్వర్, సహాయకార్యదర్శులుగా ప్రభాకర్, రవి, దేవరాజు, మహిళాకార్యదర్శిగా జి సులోచనను ఎన్నుకోవడం జరిగింది, ఈ సందర్బ ంగా అద్యక్షుడు



తాళ్ళపల్లి ప్రకాశ్ మాట్లాడుతూ ఉపాద్యాయులుగా విద్యార్థులకు చక్కటి విద్యను అందిస్తూనే సమాజానికి సేవలను అందించాల్సిన భాద్యత కూడా మనపై ఉన్నందున భవిష్యత్‌లో రాజకీయంగా కూడా మనం ముందుకు పోవాల్సిన ఆవశ్యకత ఉందని ఆయన తెలిపారు.

# గుడిసెలో మీరు ఉండాలి జైల్లో మేము ఉండాలి

### ఏఐవైఎఫ్ జాతీయ కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్



**ఎల్కతుర్తి ప్రభాతవార్త డిసెంబర్ 10:** మండల పరిధిలోని సూరారం గ్రామ శివారులో ఉన్న శిఖం భూమిలో పేద కుటుంబాలు గత 25 రోజుల నుండి గుడిసెలు వేసుకున్న క్రమములో శనివారం రోజున గుడిసె వాసులను ఉద్దేశించి ఏఐవైఎఫ్ జాతీయ కార్యదర్శి మారూపాక అనిల్ కుమార్ మాట్లాడుతూ కమ్యూనిస్ట్ సిందాతలను పట్టుకొని జీవించే వారికి భూపోరాటలు చేసిన వారికి ఇల్లు కల్పించే బాధ్యత కమ్యూనిస్టు పార్టీ కట్టుబడి ఉందని అన్నారు. గుడిసెలు వేసుకొని జీవిస్తున్నారని సూరారం గ్రామ శివారుల్లో ఉన్న భూమిని బే శరత్‌గా ఇండ్ల పట్టలు ఇవ్వాలని అన్నారు. రాష్ట్ర ప్రభూత్వం పేదలకు ఇల్లు లేనివారికి ఇల్ల కట్టిస్తామని డబుల్ బెడ్ రూమ్ 3 ఎకరాల భూమి ఇస్తామని ముఖ్యమంత్రి ఇప్పటికి ఇవ్వలేదని ఎన్నికల రాగానే 3 లక్షల రూపాయలు ఇస్తామని ప్రకటించడం చోచనీయమన్నారు. 3లక్షల రూపాయలు కేటాయించిన ప్రభుత్వమే ఇల్లు కట్టియాలని ఈసందర్బంగా అనిల్ కుమార్ అన్నారు. ఈ కోర్యక్రమంలో మండల కార్యదర్శి ఉట్కూరి రాములు నిమ్మల మనోహర్ కరే లక్ష్మణ్ విజయ్ శ్రీనివాస్ సుర మొగిలి తండ ముండయ్య పట్నం స్వామి మొదలగువారు పాల్గొన్నారు.

# వివేకర్ధనిలో జాబ్ మేళా

**లక్ష్మీదేవిపల్లి, డిసెంబర్ 10 – ప్రభాతవార్త:** మండలంలోని వివేకవర్ధని డిగ్రీ, పీజీ కళాశాలలో ఐసీఐసీఐ బ్యాంకు ఆధ్వర్యంలో జాబ్‌మేళా నిర్వహించారు. మొత్తం 96 మంది పాల్గొనగా 36 మంది తుది జాబితాకు చేరుకున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు జాబ్‌మేళా జరిగింది. ఐసీఐసీఐ బ్యాంక్ హైదరాబాద్ బ్రాంచ్ హెచ్ఆర్ బ్రహ్మసాయి ఆధ్వర్యంలో జాబ్‌మేళా జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సతీష్, డీన్ సాయికృష్ణ, ఏవో ప్రవీణ్, వెంకటేశ్వరరావు, ఉమామహేశ్వరిలు పాల్గొన్నారు.

# నిరుపేద వధువు పెళ్ళికి ఆర్థిక సాయం



**ప్రభాతవార్త, పోచమ్మమైదాన్:** గ్రేటర్ వరంగల్ మహానగరం 23వ డివిజన్ కొత్తవాడ లోని నిరుపేద కుటుంబానికి చెందిన రామొజు శ్రీదేవి-పండరి దంపతుల కూతురు వివాహం ఆదివారం జరగనున్న నేపద్యంలో ఆ నిరుపేద కుటుంబాలను ఆదుకునే సంకల్పంతో నిరుపేదలను ఆదుకునే దాతగా యెలుగం శ్రీనివాస్ ముందస్తుగానే వదువు తులసిభవానిని ఆశీర్వదిస్తూ వివాహంకు కావల్సిన మంగళసూత్రం, మెట్టెలు, నూతన పట్టు వస్త్రాలను వారికి అందించి తన మంచి మనసును చాటుకున్నారు. అంతేకాకుండాఈ కార్యక్రమాన్ని యెలుగం శ్రీనివాస్ ఇంటి నందు ఏర్పాటు చేసిన ఓం అయ్యప్ప భక్తమండలి కుటీరంలో నిర్వహించడంతో పాటు నూతన వదువును 18 మంది అయ్యప్ప స్వాములు ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అయ్యప్ప గురు స్వాములు, స్థానిక పెద్దలు ఎ.సంపత్, డి. రాజేందర్, కె.సంపత్, జి.శ్రీను, యన్.రాజ్‌కుమార్, పి.రమేష్, కె.మోహన్, యం సారంగపాణి, జి పవన్, బి సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# యువజన జిల్లా ప్రధాన కార్యదర్శిగా చిదురాల సురేష్



**భీమదేవరపల్లి ప్రభాతవార్త డిసెంబర్ 10:** హన్మకొండ జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్య దర్శిగా చిదురాల సురేష్ నియమితు లయ్యారు. శనివారం తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివసేనారెడ్డి ఆదేశాల మేరకు హన్మకొండ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రేపల్లె రఘునాథ్ నియామక పత్రం చిదురాల సురేష్‌కు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపెతానికి హన్మకొండ జిల్లా పరిధిలోని గ్రామల్లో కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి యువకుల్లో ఉత్సాహం నింపి పార్టీ బలోపెతానికి కృషి చేస్తానాని హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివసేన రెడ్డి హన్మకొండ జిల్లా యువజన అధ్యక్షులు రేపల్లె రఘునాథ్ కృతజ్ఞతలు తెలిపి ఆనందం వ్యక్తం చేశారు.




# ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేసిన పెగడపల్లి గ్రామ రైతులు



**హసనపర్తి ప్రభాతవార్త డిసెంబర్ 10:** గ్రేటర్ వరంగల్ 1వ విడిజన్ పరిధిలోని పెగడపల్లి గ్రామంలో ఎల్లమ్మ చెరువు మాటు కాలువ నిర్మాణం చేపట్టాలని బీఆర్ఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ కు పెగడపల్లి గ్రామ రైతులు వినతి పత్రం అందజేశారు. ఎల్లమ్మచెరువు మాటు కాలువ కోత గురై గత రెండు సంవత్సరాలుగా చెరువు కింద ఉన్న సుమారు 150 ఎకరాలలో పంట వేసుకోలేక పోతున్నట్లు ఎమ్మెల్మే తెలిపారు. దీనిపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత నీటి పారుదల శాఖ డి ఈ రాజుతో మాట్లాడి వెంటనే మాటు కాలువ నిర్మాణానికి ప్రతిసాదనలు సిద్దం చేయాలనీ ఆదేశించారు. వీలైనంత తొందరగా కాలువల నిర్మాణానికి చర్యలు తిసుకుంటారని రైతులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 1 వ డివిజన్ అధ్యక్షులు నరెడ్ల శ్రీధర్ పొపైటి చైర్మన్ చల్ల గోపల రెడ్డి డివిజన్ నాయకులు గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పలు కార్యక్రమాల్లో పాల్గొన్న వరంగల్ తూర్పు ఎమ్మెల్యే



**ప్రభాతవార్త, పోచమ్మైదాన్:** గ్రేటర్ వరంగల్ జిల్లా తూర్పు నియోజక వర్గంలో శనివారం జరిగిన పలు వివాహ పడిపూజా కార్యక్రమాలతో పాటు ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్‌లో కూడా పాల్గొన్న వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్. ఈ సందర బ్ంగా క్రీడలను ప్రోత్సహించాలనే సదుద్దేశంతో యువతను ఉత్సాహపరుస్తూ స్వయంగా ఎమ్మెల్యే బ్యాటింగ్ చేసి టోర్నమెంట్ ప్రారంభించి క్రికెట్ టోర్నమెంట్ నిర వ్వాహకులకు ఖర్చులకు యాభై వేల నగదను అందజేసి యువతకు అండగా నిలిచారు. అనంతరం మాజీ కార్పోరేటర్ జారతి అరుణ రమేష్ నివాసంలో జరిగిన మహా అయ్యప్ప పడిపూజకు హాజరయి అభిషేకాలతో పాటు పూజలు నిర్వహించారు. అలాగే ఎల్బీనగర్ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన వివాహ కార వ్యక్రమాలకు హాజరయి వదూవరులను ఆశీర్వదించి నూతన వస్థాలను భహుకరించారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు గందె కల్పన నవీన్, బస్వరాజు కుమారస్వామి, వస్కుల బాబు, రాష్ట్ర నాయకులు చింతాకుల సునిల్‌కుమార్, చింతాకుల అనిల్‌కుమార్, బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జనగామ వార్త



## పల్లాకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే రాజయ్య

**స్టేషన్‌ఘన్‌పూర్, డిసెంబరు10 ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్ర రైతుబంధు సమితి అధ్యక్షులుగా ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి పదవికాలాన్ని మరో రెండుసంవత్సరాల కాలంపాటు



పొడిగిస్తూ సీఎం కేసీఆర్ ఇటీవల నిర్ణయం తీసుకోవడం జరిఇంది. ఈ శుభసందర్భంగా హైదరాబాద్‌లోని ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డిని ఆయన నివాసంలో స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ ఎమ్మెల్యేడాక్టర్ టి.రాజయ్య మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర రైతుబంధు సమితి అధ్యక్షులుగా పల్లారాజేశ్వర్‌రెడ్డి పదవికాలాన్ని మరో రెండేళ్లు పొడిగించినందుకు గాను సీఎం కేసీఆర్‌కు ఎమ్మెల్యేరాజయ్య కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు కొమురవెల్లి దేవస్థానం మాజీ చైర్మన్ సెవెల్లి సంపత్, రఘునాథపల్లి మండల అధ్యక్షులు వారాల రమేష్ తదితరులు ఉన్నారు.

## మానవత్వం చాటుతున్న వైస్ ఎంపీపీ సుధీర్‌రెడ్డి

**స్టేషన్‌ఘన్‌పూర్, డిసెంబరు10 ప్రభాతవార్త :**

మండలంలోని తాటికొండ గ్రామంలో ఆరవ వార్డులోని మారపాక చంద్రయ్య అనారోగ్యకారణాలతో శుక్రవారం మృతిచెందాడు. ఈసందర్భంగా శనివారం స్టేషన్‌ఘన్‌పూర్ వైస్‌ఎంపీపీ చల్లా సుధీర్‌రెడ్డి మృతుడి కుటుంబ



సభ్యులను పరామర్శించి రూ.5వేలు ఆర్థికసాయం అందచేశారు. అలాగే గ్రామంలో ఎవరు మృతిచెందిన తక్షణ ఖర్చుల నిమిత్తం మృతుల కుటుంబ సభ్యులకు రూ.5వేలు ఆర్థికసాయం అందచేస్తు వైస్ ఎంపీపీ తన మానవత్వాన్ని చాటుతున్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ మారపాక రాములు, వార్డుసభ్యులు మారపాక రేణుక, గ్రామపెద్దలు మారపాక సాయిలు, బానాల యాదయ్య, పట్ల యాదగిరి, బొంగూరి యాదగిరి, మారపాక రామచందరన, ప్రభాకర్, జోజి, బాణాల సమ్మయ్య, జీపీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో అండగా సిఎం రిలిఫ్ ఫండ్

### -ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు

**మెట్‌పల్లి - ప్రభాతవార్త :**

ఆపదలో ఉన్న వారికి సిఎం రిలిఫ్ ఫండ్ అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు తెలిపారు. శనివారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కరోనా సమయంలో ఆనారోగ్యానికి గురై ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొంది లక్షల రూపాయలు ఖర్చు చేసుకున్న పట్టణానికి చెందిన జావిద్ సిఎం రిలిఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేసుకోగా మంజూరైన రెండు లక్షల రూ.ల చెక్కును ఎమ్మెల్యే జావిద్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆనారోగ్యంతో బాధపడుతూ వైద్యం చేయించుకోలేని వారికి సిఎం రిలిఫ్ ఫండ్ అండగా నిలుస్తుందన్నారు.

## జల్సా దొంగల అరెస్ట్

### 87.5గ్రాముల బంగారం, 30తులాల వెండి 18500నగదు, సెల్‌ఫోన్, లాప్‌టాప్ సీజ్

### ముగ్గురు నిందితుల రిమాండ్

**జనగామ, డిసెంబరు10 ప్రభాతవార్త :**

తాళంవేసిన ఇండ్లే టార్గెట్‌గా పెట్టుకుని జల్సాలకోసం దొంగతనాలు చేస్తున్న దొంగల ముఠాను జనగామ పోలీసులు చేధించారు. ఈసంఘటనపై జనగామ డీసీపీ పి.సీతారాం తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గత కొద్దిరోజులుగా జనగామ జిల్లాకేంద్రంలో ముగ్గురు నిందితులు జల్సాలకు అలవాటుపడి తాళంవేసిన ఇళ్లను టార్గెట్‌గా పెట్టుకుని పలు దొంగతనాలకు పాల్పడడాన్ని పోలీసులు గుర్తించారు. ఈ మేరకు పోలీసులు ప్రత్యేకంగా విభాగాలను ఏర్పాటు చేసి దొంగతనాలకు పాల్పడుతున్న ముగ్గురు నిందితులు దేవరాజుల అనిల్, మొటికె మహేష్, మరొక మైనర్ బాలుడిని శనివారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించడం జరిగిందని డీసీపీ తెలిపారు. పట్టుబడిన నిందితుల నుంచి 87.5గ్రాముల విలువగల బంగారం, సుమారు నాలుగులక్షల ఇరవైతొమ్మిదివేల ఎనిమిదివందల ఎనబై ఏడు రూపాయలు, 30తులాల వెండి ఆభరణాలు, 18,500నగదు, ఒక లెనోవా లాప్‌టాప్, మరొక సెల్‌ఫోన్ సీజ్‌చేయడం జరిగిందన్నారు. గత కొద్దిరోజులుగా జనగామలో జరుగుతున్న దొంగతనాలకు చెక్‌పెట్టేందుకు వెస్ట్‌జోన్ జనగామ పోలీసులు ప్రత్యేక బృందాలను ఏర్పాటుచేసి ఈ కేసును చేధించడం జరిగిందని, కేసును చేధించిన జనగామ ఏసీపీ దేవేందర్‌రెడ్డి, సీఐ ఎలబోయిన శ్రీనివాస్‌యాదవ్, ఎస్ఐ రఘుపతి, పోలీస్ బృందాన్ని డీసీపీ అభినందించారు.



## వీఎస్ఎఫ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మానవహక్కుల దినోత్సవం

**జనగామ టౌన్, డిసెంబరు10 ప్రభాతవార్త :**

విద్యార్థులకు తాను అండగా ఉంటానని జడ్పీచైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి అన్నారు. జనగామ జిల్లా బీసీ గురుకుల పాఠశాలలో శనివారం వందేమాతరం స్టూడెంట్ ఫెడరేషన్ (వీఎస్ఎఫ్) ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొంద్ర ప్రవీణ్ అధ్యక్షతన అంతర్జాతీయ మానవ హక్కులదినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించగా ముఖ్య అతిథులుగా జనగామ జడ్పీ చైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి, జెఎస్ఎఫ్ ఫౌండర్ చైర్మన్ డాక్టర్ సుల్తాన్‌రాజు





హాజరయ్యారు. ఈసందర్భంగా సుల్తాన్‌రాజు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం, తెలంగాణ రాష్ట్ర సాధన ద్వారా మన హక్కులు కాపాడుకో గలుగుతున్నామని, గ్రామాల్లో ఉన్న మూడాచారాలు ప్రాలద్రోలేది చదువుకున్న విద్యార్థులు మాత్రమే అని సూచించారు. జడ్పీచైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు.



కార్యక్రమంలో వందేమాతరం స్టూడెంట్ ఫెడరేషన్ (వీఎస్ఎఫ్)రాష్ట్ర అధ్యక్షులు మంగళంపల్లి రాజు, జిల్లానాయకులు అనిల్‌చౌహాన్, బీసీ వెల్ఫేర్ ప్రిన్సిపాల్ అనిత, అన్వేషన్, బింగి నర్సింహులు, అఫ్రోజ్ పాల్గొన్నారు.

## రజకులకు ఐదులక్షల బీమా ఇవ్వాలి

**పాలకుర్తి, డిసెంబరు10 ప్రభాతవార్త :**

రజకులకు ఐదులక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పించి మోపెడ్ వాహనాలు కరెంటు, ఇస్త్రీపెట్టేను ప్రభుత్వం ఉచితంగా ఇవ్వాలని రజక వృత్తిదారుల సంఘం మండలశాఖ అధ్యక్షుడు చిట్యాల సమ్మయ్య అన్నారు. ఆదివారం మండలకేంద్రంలో రజక సొసైటీ భవనంలో సంఘం సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు రజకులకు ఇచ్చిన హామీలను అమలుచేయడంలో విఫలమైందన్నారు. ప్రభుత్వ స్థలాలలో మోడ్రన్ దోబీగార్డ్‌లు నిర్మిస్తామని, ప్రభుత్వ ఆస్పత్రిలో, విద్యాసంస్థలలో హాస్టల్‌లో వృతినతపని రజకులకు ఇస్తామని ప్రభుత్వం నేటికి అమలు చేయాలని అన్నారు. అలాగే 50సంవత్సరాలు నిండిన ప్రతీ రజక వృత్తిదారునికి మూడువేల పెన్షన్ ఇవ్వాలని, రజకులకు డబుల్‌బెడ్‌రూం ఇండ్లు, ఇండ్ల స్థలాలలు ఇవ్వాలని, డ్రై క్లినిక్ షాపులకు 500యూనిట్లు చేయాలని, ఎల్‌టీ 2నుంచి ఎల్‌టీ 4కు మార్చాలని కోరారు. కార్యక్రమంలో చిట్యాల ఎల్లయ్య, సోమయ్య, సంపత్, వెంకన్న, సురేష్, ఎల్లయ్య, ఎల్లమ్మ, లక్ష్మి, సోమయ్య పాల్గొన్నారు.



## ఆదర్శ ఆటోయూనియన్ డ్రైవర్లకు డబుల్‌బెడ్‌రూం ఇండ్లు ఇవ్వాలి

**బచ్చన్నపేట, డిసెంబరు10 ప్రభాతవార్త :**

మండలకేంద్రంలోని ఆదర్శ ఆటోయూనియన్ కాలనీలో సొంత ఇంటిస్థలం ఉన్నందున అదే స్థలంలో ఆటోడ్రైవర్లకు డబుల్‌బెడ్‌రూం ఇండ్లు కట్టించి ఇవ్వాలని సీఐటీయు జిల్లా కార్యదర్శి రాపర్తిరాజు డిమాండ్‌చేశారు. శనివారం రోజున బచ్చన్నపేట మండలకేంద్రంలో ఏర్పాటుచేసిన ఆదర్శ ఆటోయూనియన్ సమావేశంకు బొలుగుల లక్ష్మణ్ అధ్యక్షత వహించగా రాపర్తి రాజు మాట్లాడారు. సమావేశానికి ముందు నూతనంగా నిర్మించుకున్న ఆటోయూనియన్ గద్దెపై సీఐటీయు జిల్లా అధ్యక్షులు బొట్ల శ్రీనివాస్ సీఐటీయు జెండాను ఆవిష్కరించారు. ఈసందర్భంగా రాజు మాట్లాడుతూ ఆదర్శ ఆటోయూనియన్ సభ్యులు చిట్టి రూపంలో ఏర్పాటు చేసుకుని సొంత ఇంటిస్థలం ఉన్నవారికి మూడులక్షల రూపాయలు ఇంటినిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన వాగ్ధానాన్ని ఆటో కార్మికులకు అమలు చేయాలని వారు కోరారు. సమావేశంలో సీఐటీయు జిల్లా అధ్యక్షులు బొట్ల శ్రీనివాస్, సీఐటీయు జిల్లా కోశాధికారి సుంచు విజేందర్, మండల కన్వీనర్ అన్నెబోయిన రాజు, ఆటోయూనియన్ మాజీ అధ్యక్షులు పస్తం ఐలయ్య, సందెల లక్ష్మణ్, మినులాపురం కనకయ్య, శ్రీనివాస్, సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.



# కాటారం వార్త

## టిపీసీసీ మహిళా కార్యదర్శిగా అంగోత్ సుగుణ

**- కాంగ్రెస్‌ను అధికారంలోకి తేవడమే లక్ష్యంగా కృషి చేస్తామని వెల్లడి**

కాటారం, డిసెంబర్ 10, ప్రభాతవార్త



టిపీసీసీ రాష్ట్ర మహిళా కార్యదర్శిగా కాటారం మాజీ జెడ్పీటీసీ, సీనియర్ కాంగ్రెస్ మహిళా నాయకురాలు అంగోత్ సుగుణ నియమితులైనట్లు శనివారం ప్రకటనలో వెల్లడించారు. నయామకానికి సహకరించిన టిపీసీసీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సునీత రావు, ఏఐసిసి కార్యదర్శి, మాజీమంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, శ్రీపాద ట్రస్టు ఛైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఐత ప్రకాష్ రెడ్డి, జిల్లా మహిళ అధ్యక్షురాలు శ్రీదేవి, కాటారం ఎంపిపి పంతకాని సమ్మయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులకు, మహిళ నాయకురాళ్లకు సుగుణ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈసందర్భంగా నియమితులైన సుగుణ మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ప్రజావ్యతిరేఖ విధానాలను తిప్పకొట్టి, అహర్నిషలు కృషి చేసి రానున్న ఎన్నికల్లో శ్రీధర్‌బాబును, కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తేవడమే లక్ష్యంగా గెలుపుకు కృషి చేస్తామని తెలిపారు.

## సమాచారం మాకు..బహుమతి మీకు

**-మావోయిస్టుల కదలికలు ఏర్పడితే సమాచారం ఇవ్వాలి**

**-కాటారం డిఎస్‌పి గడ్డం రామ్మోహన్ రెడ్డి**

కాటారం, డిసెంబర్ 10, ప్రభాతవార్త



ప్రశాంతంగా ఉన్న పల్లెల్లో చిచ్చుపెట్టేందుకు మావోయిస్టు యాక్షన్ టీం కాటారం సబ్ డివిజన్ ప్రాంతంలో సంచరిస్తున్నట్లు సమాచారం ఉందని కాటారం డిఎస్‌పి గడ్డం రామ్మోన్ రెడ్డి తెలిపారు. ఈమేరకు మావోయిస్టుల వివరాలతో కూడిన సమాచారం మాకు..బహుమతి మీకు అనే నినాదంతో మావోయిస్టుల ఫోటోలను పోలీసు అధికారులతో కలిసి ప్రదర్శించారు. కావున కాటారం, మహాముత్తారం, మల్హర్‌రావు, మహదేవపూర్, కాళేశ్వరం, పలిమెల ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.




ఎవరికైనా మావోయిస్టు యాక్షన్ టీం సంచరించినట్లు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచడం జరుగు తుందని డిఎస్‌పి పేర్కొన్నారు. కాటారం, మహదేవపూర్ సిఐలు పొన్నమనేని రంజిత్ రావు, తెలబోయిన కిరణ్ కుమార్, కాటారం, మహదేవపూర్ ఎస్ఐలు సిహెచ్ శ్రీనివాస్, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

## తపాల సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**-పెద్దపల్లి డివిజన్ సూపరిండెంట్ వై.వెంకటేశ్వర్లు**

**-తపాల పథకాలపై విద్యార్థులతో అవగాహన ర్యాలీ**

కాటారం, డిసెంబర్ 10, ప్రభాతవార్త



తపాల శాఖలో ఉన్న పథకాలు ప్రజలకు చేరువా కావాలనే సదుద్దేశ్యంతో పెద్దపల్లి డివిజన్ సూపరిండెంట్ వై.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో శనివారం కాటారం ఉప తపాల శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులచే అవగాహన ర్యాలీని నిర్వహించారు. తపాల శాఖలో ఉన్న పథకాలపై విద్యార్థులచే ప్లకార్డులు ప్రదర్శిస్తూ అవగాహన ర్యాలీని నిర్వహించారు. పోస్టాఫీస్‌లోని ఆర్‌డి రికవరి డిపాజిట్స్(యస్‌యస్‌ఏ) సుకన్య సమృద్ధి యోజన, తపాల జీవిత భీమా(ఆర్‌పిఎల్‌ఐ) ఫిక్స్‌డ్ డిపాజిట్స్, టాట, ఏఐజి ఇన్సూరెన్స్ రూ.399కే రూ.10లక్షల భీమా, రూ.20కే యాక్సిడెంటల్ రెండు లక్షల భీమా, ప్రధానమంత్ర సురక్ష భీమా యోజన, పియంయస్‌బివై ప్రధానమంత్రి జీవన జ్యోతి భీమా యోజన, పియంజేజేబివై రూ.436కు రూ.2లక్షల భీమా వర్తిస్తుందని తెలిపారు. భారతదేశంలో తపాల సేవలు ప్రజలకు అందుబాటులో ఎల్లప్పుడు ఉంటాయని వారు తెలియజేశారు. తపాల సేవలను ప్రజలందరూ వినియోగించుకునేలా తపాల ర్యాలీలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో పెద్దపల్లి డివిజన్ సూపరిండెంట్ వై.వెంకటేశ్వర్లుతో పాటు యస్‌పియం రజిన్ కుమార్, తపాల సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళా చైతన్య మాసోత్సవాలను విజయవంతం చేయాలి

**-పిలుపునిచ్చిన మండల బిఆర్ఎస్ నాయకులు**

మల్హర్‌రావు, డిసెంబర్ 10, ప్రభాతవార్త



మహిళా చైతన్య సదస్సు మాసోత్సవాల్లో భాగంగా మండలంలో ఈనెల 13న తాడిచర్ల గ్రామంలో 14న కొయ్యూర్‌లో నిర్వహించే మహిళా చైతన్య మాసోత్సవాలను విజయవంతం చేయాలని శనివారం మండల బిఆర్ఎస్ నాయకులు పిలుపునిచ్చారు. మండలంలోని కొయ్యూర్ ఆర్అండ్‌బి గెస్ట్‌హౌజ్‌లో మహిళా చైతన్య మాసోత్సవాల నిర్వాహణపై సమావేశాన్ని నిర్వహించారు. బిఆర్ఎస్ నాయకులు చైతన్య మాసోత్సవాల గురించి కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రాఘవరెడ్డి, రైతు సమన్వయ మండల అధ్యక్షుడు గోనె శ్రీనివాస రావు, పిఏసిఎస్ ఇంచార్జ్ ఛైర్మన్ మల్కా ప్రకాష్ రావు, మహిళా మండల అధ్యక్షురాలు పంతకాని చంద్రకళ-సంపత్, యూత్ మండల అధ్యక్షుడు హరీష్, నాయకులు కోట రవి, తాజోద్దీన్, ఆయా గ్రామాల మహిళల గ్రామ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు, యూత్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేసిఆర్ దళిత ద్రోహి

**- సమస్యలపై పోరుతో ప్రజల్లోకి**

**- ఇతర పార్టీల్లో చేరిన నేతలు తిరిగి వచ్చేయండి**

**- టిడిపి రాష్ట్ర కార్యదర్శి గన్నోజు శ్రీనివాసచారి**

పరకాల, డిసెంబర్ 10, ప్రభాతవార్త



తెలంగాణ ముఖ్యమంత్రి కేసిఆర్ దళిత ద్రోహి అని టిడిపి రాష్ట్ర కార్యదర్శి గన్నోజు శ్రీనివాస చారి ఆరోపించారు. శనివారం పట్టణంలోని ఆర్ఎస్ఆర్ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణకు దళితున్ని ముఖ్యమంత్రి చేస్తానని చెప్పిన కేసిఆర్ మాట తప్పారన్నారు. రైతు రుణమాఫి చేస్తామని యువంత్ తెలంగాణ రైతన్నల ఓట్లు దండుకొని అధికారంలోకి వచ్చిన కేసిఆర్ సీఎం బాధ్యతలు చేపట్టి తొమ్మిదేళ్లు అయినప్పటికి నేటికి రైతు రుణమాఫీ చేయకుండా రైతులను మోసం చేయడం జరుగుతుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరొం కేసిఆర్ ప్రభుత్వం రైతు రుణమాఫి చేయకుండా రైతులను తీవ్ర నష్టానికి గురి చేస్తున్నారని వాపోయారు. టిఆర్ఎస్‌లో ఉన్న మంత్రులంతా ఇతర పార్టీలకు చెందిన వారని వారు పేర్కొన్నారు. త్వరలోనే టిఆర్ఎస్ పార్టీ ఖాళీ కావడం ఖాయమన్నారు. టిడిపి పార్టీ హయంలోనే అన్ని వర్గాల వారికి మేలు జరిగిందని రాజకీయ, విద్య, వైద్య, ఆర్థిక అన్ని రంగాలలో తెలుగుదేశం పార్టీ మేలు చేసిందని వారు గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం త్వరలో వస్తుందని పరకాలలో 2023లో తెలుగుదేశం పార్టీ జెండా ఎగురవేయడం ఖాయమన్నారు. ప్రజా శ్రేయస్సును విస్మరిస్తున్న ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని డిమాండ్ చేశారు. బడుగు బలహీణ వర్గాల అభ్యున్నతి కోసం టిడిపి ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని గుర్తు చేశారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావంతోనే రాష్ట్రంలో బడుగు, బలహీణ వర్గాల ప్రజల అభివృద్ధి సాధ్యమయ్యిందని అన్నారు. ప్రజలందరికీ రాజకీయాన్ని, సంక్షేమాన్ని దరిచేర్చిన ఘనత తెదేపాకే దక్కిందన్నారు. పార్టీ ఆవిర్భావం నుండి బడుగు, బలహీణ వర్గాల ప్రజల అభ్యున్నతికి కట్టుబడి ఉందన్నారు. రానున్న రోజుల్లో తెదేపాకు రాష్ట్రంలో పూర్వ వైభవం తీ స ు కొ స్తా వ ు ని పేర్కొన్నారు. 74 కులాలకు ఏకతాటిపైకి తెచ్చి బడుగులకు ఎనలేని సేవలందించిన కాసాని ఆధ్వర్యంలో టీడీపీకీ పూర్వ వైభవం వస్తుందని కొన్ని కారనాల వల్ల ఇక్కడి నాయకులు, కార్యకర్తలు డల్‌గా ఉన్నారన్నారు. ఇతర పార్టీలో చేరిన టీడీపీ నేతలను మళ్లి తిరిగి రావాలని ఆహ్మానిస్తున్నామని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి ఏమి లేదని, జనవరి 22 నుంచి నియోజకవర్గంలోని 113 గ్రామాల్లో గడపగడపకు గన్నోజు కార్యక్రమాన్ని చేస్తున్నాట్లు తెలిపారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షుడు లక్కం ప్రకాష్, చంద్రమౌళి, సంపత్‌రెడ్డి, స్వామి, వీరంజనేయులు, రవీందర్, వెంకట్‌రెడ్డి, శివ, రమేష్, సుంకరి దిలీప పాల్గొన్నారు.

# సహకార సంఘాలతో రైతులు బలోపేతం చెందాలి

**-అసిస్టెంట్ ప్రొడ్యూసర్ కంపెనీ మేనేజర్ అక్కల రమేష్**



**రేగొండ, డిసెంబర్ 10, ప్రభాతవార్త**
రేగొండ మండల రైతులందరూ సహకార సంఘాలతో సమిష్టి నిర్ణయాలకు అనుగుణంగా సహకార సంఘాలను ఏర్పాటు చేసుకోవాలని అసిస్టెంట్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ మేనేజర్ అక్కల రమేష్ అన్నారు. శనివారం మండలంలోని నారాయణపురం గ్రామంలో మారి స్వచ్ఛంధ సేవ సంస్థ, ప్రజ్వల్ ఉత్పత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిధిగా రమేష్ పాల్గొని మాట్లాడారు. రైతులందరూ సమిష్టి నిర్ణయాల కోసం సహకార సంఘాలను బలోపేతం చేసుకోవాలని అన్నారు. నవచైతన్య సోసైటీ ఏర్పడి 8సంవత్సరాలు కావస్తుందని, రైతులందరూ పంటలకు సంబంధించినటువంటి విషయాన్ని పరిజ్ఞానం పెంపొందించుకోవడం కొరకై సహకారం సంఘాలు ఎల్లవేళలా తోడ్పుడుతుందని అన్నారు. రైతులందరూ సమిష్టిగా ఐక్యతతో ఉండాలని సూచించారు. ఈసందర్భంగా నూతన పాలకవర్గ ఎంపిక చేసుకున్నారు. కమిటీలో నారాయణపూర్ గ్రామంలో నవచైతన్య పాలకవర్గ సభ్యుడిగా మోటెం మొగిలిని ఏకగ్రీవంగా రైతులు ఎన్నుకున్నారు. తనను ఎన్నుకున్న రైతులను ఉద్దేశించి మొగిలి మాట్లాడారు. ఎన్నికకు సహకరించిన డబ్ల్యూడబ్ల్యూఎఫ్, మారి ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలుపుతూ నవ చైతన్య, ప్రజ్వల సోసైటీ వారు తీసుకున్న నిర్ణయాలకు కట్టుబడి ఉండి రైతులకు సహయ సాకరాలు అందిస్తూ కృషి చేస్తానని మొగిలి తెలిపారు. ఈకార్యక్రమంలో ప్రొడ్యూసర్ యూనిట్ మేనేజర్ బత్తిని శ్రీనివాస్, గ్రామ కార్యకర్త లాంసాని రమాదేవి, మాజీ పాలకవర్గ సభ్యులు కడారి రాజయ్య, కొమురయ్య, మోటం నరసయ్య, మోటేం రవి, మోటం బాబు, శంకరి నర్సింగరావు, రంజిత్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## జయశంకర్ వార్త

భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## మృతునికి నివాళులర్పించిన సర్పంచ్ దేవేందర్ గౌడ్

**-గౌడ సంఘం ఆధ్వర్యంలో రూ.10వేల ఆర్థిక సాయం**



**గణపురం, డిసెంబర్ 10, ప్రభాతవార్త**
మండలకేంద్రంలోని గ్రామ పంచాయతీలో పని చేస్తున్న మార్క రమేష్ తండ్రి మార్క లక్ష్మయ్య శనివారం అనారోగ్యంతో మరణించాడు. విషయం తెలుసుకున్న సర్పంచ్ దేవేందర్ గౌడ్ మృత దేహనికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం గౌడ సంఘం ఆధ్వర్యంలో రూ.10వేల ఆర్థిక సహయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈకార్యక్రమంలో ఎంపిటీసీ మోటపోతుల శివశంకర్ గౌడ్, ఉపసర్పంచ్ పోతర్ల అశోక్ యాదవ్, గౌడ సంఘం మండల అధ్యక్షుడు మామిండ్ల వెంకటేశ్వర్లు గౌడ్, బత్తిని శివశంకర్ గౌడ్, నాగపూరి సారయ్య గౌడ్, మార్క పెద్ద మొగిలి, చిన్న మొగిలి, కొమురయ్య, మార్క కుమార్, పోశాల రాజయ్య, గణపురం బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు గుర్రం తిరుపతి గౌడ్, పల్నాటి రాజులు పరామర్శించారు.

## ఏరియా వర్క్‌షాప్‌ను సందర్శించిన సేఫ్టీ కమిటీ మెంబర్లు

**కొత్తగూడెం, డిసెంబర్ 10 - ప్రభాతవార్త:**



సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని వర్క్‌షాప్‌ను సేఫ్టీ కమిటీ మెంబర్లు శనివారం సందర్శించారు. నూతనంగా కోల్ టెస్టింగ్ ల్యాబ్ పక్కన నిర్మిస్తున్న ఈభవనాన్ని పరిశీలించారు. హెచ్‌వోడి టి.శ్రీకాంత్, టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ లు ఇంజనీర్లు, పిట్ కార్యదర్శి, ఇతర సభ్యులతో కలిసి పరిశీలించారు. ప్రొడక్షన్ లింక్‌తో పనిచేస్తున్న వర్క్‌షాప్‌లో పంపులు, మోటార్లు, గేర్ బాక్సులు, ట్రాన్స్‌ఫార్మర్లు మరమ్మతులు చేయడానికి అనుగుణంగా కొత్త సాంకేతికతను ఉపయోగించి ఆధునీకరించాలని, ఉద్యోగులు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. ఇంజనీర్లు బోడా శంకర్, అనీల్, ఉపేందర్‌బాబు, పిట్ సెక్రటరీ ఎండీ సత్తార్‌ఫాషా, ఎలమందల రవి, తిమోతి తదితరులు పాల్గొన్నారు.

## భక్తాంజనేయ ఆలయ పునర్నిర్మాణానికి విరాళం

**కాటారం, డిసెంబర్ 10, ప్రభాతవార్త**
కాటారం మండలకేంద్రంలోని గారెపల్లిలో గల భక్తాంజనేయ ఆలయ పునర్నిర్మాణానికి గారెపల్లికి చెందిన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి జ్యూవెలరీ అండ్ వర్కర్స్ కొండపర్తి శ్రీనివాస చారి, రమేష్ బ్రదర్ విరాళంగా రూ.50,116లను అందజేసినట్లు ఆలయ పునర్నిర్మాణ కమిటీ బాధ్యులు శనివారం వెల్లడించారు. ఈసందర్భంగా ఆలయ విరాళ దాతలను కమిటీ శాలువాతో ఘనంగా సన్మానించింది. ఈకార్యక్రమంలో జక్కు మొగిలి, కొట్టె ప్రభాకర్, కొట్టె శంకరయ్య, పసుల రామచంద్రం, సత్యం ఉన్నారు.

## నూతన కార్యాలయాన్ని ప్రారంభించిన ఎస్పీ

**కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 10 - ప్రభాతవార్త:**
కొత్తగూడెం బస్టాండ్ సెంటర్‌లోని హైటెక్ ప్లస్ కంప్యూటర్స్ ఎడ్యుకేషన్ నూతన కార్యాలయాన్ని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ప్రారంభించారు. విద్యార్థులకు అవసరమైన నాణ్యమైన కంప్యూటర్ విద్యను అందిస్తూ దివ్యాంగులకు ఉచిత కంప్యూటర్ శిక్షణ ద్వారా ఉపాధి మార్గాలు కల్పిస్తున్న హైటెక్ ప్లస్ నిర్వాహకులు, టీవీపీఎస్ అద్యక్షుడు సతీష్‌ను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో షేక్ దస్తగిరి, మల్లెల రామనాథం, లగడపాటి రమేష్, యంగ్ ఇండియా బ్లడ్ డోనర్స్ వ్యవస్థాపకుడు బాలు, దివ్యాంగ ఉద్యోగ సంఘాల నాయకులు జగ్గుదాస్, కళాబాబు, రెడ్డి, మేడి ప్రవీణ్‌కుమార్, కాటి నాగేశ్వరరావు, శ్రీను, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మృతి చెందిన కుటుంబాన్ని పరామర్శించిన జిఎస్ఆర్



**రేగొండ, డిసెంబ2ర్ 10, ప్రభాతవార్త**
ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన నిజాంపల్లి గ్రామానికి చెందిన కర్రె సులోచన కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ భూపాలపల్లి నియోజకరవ్గ ఇంచార్జ్ గండ్ర సత్యనారాయణ రావు పరామర్శించారు. అదేవిధంగా రోడ్డు ప్రమాదంలో గాయాల పాలైన సీనీయర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్కర్స్ మల్లయ్యను పరామర్శించి ఓదార్చారు. పరామర్శలో గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్రీరామ్ రాజు, ఉపాధ్యక్షుడు సందేల మధూకర్, నాంద్రే అశోక్ నాయకులు ఉన్నారు.

## అక్రమ కట్టడాలు చేపడితే ఉపేక్షించేది లేదు..

**కాటారం, డిసెంబర్ 10, ప్రభాతవార్త**
కాటారం మండలంలోని ప్రభుత్వ భూముల్లో అక్రమ కట్టడాలు చేపడితే ఉపేక్షించేది లేదని కాటారం యంపిడిఓ పెద్ది ఆంజనేయులు, యంపిఓ ఆర్.ఉపేంద్రయ్య అన్నారు. ఈమేరకు కాటారం మండలకేంద్రంలోని గారెపల్లిలో ప్రభుత్వ భూముల్లో నిర్మాణం జరుపుతున్న వాటిని అడ్డుకున్నారు. నిర్మాణ సామాగ్రిని పంచాయతీ సిబ్బందితో స్వాధీన పర్చుకున్నారు. వారితో పాటు కాటారం ఎస్ఐ సిహెచ్ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి శఫీర్ ఖాన్, పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

# దేశంలో బీజేపీ దుర్మార్గమైన పాలన సాగిస్తోంది

**- బీజేపిని నిలువరించేందుకు ప్రతిపక్షాలు ఏకం కావాలి**

**- విలేఖరుల సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు**




***కొత్తగూడెం, డిసెంబర్ 10 - ప్రభాతవార్త:***
మోడి నేతృత్వంలో బీజేపీ ప్రభుత్వం దేశంలో దుర్మార్గమైన పాలన సాగిస్తోందని, ఇలాంటి బీజేపీని నిలువరించేందుకు ప్రతిపక్షాలు ఏకం కావాల్సిన అవసరం ఉందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. జిల్లా కేంద్రంలోని శేషగిరిభవన్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు, ఢిల్లీ కార్పోరేషన్ ఎన్నికలు, దేశ వ్యాప్తంగా జరిగిన ఉప ఎన్నికల్లో చావుదెబ్బతిన్న బీజేపీకి ఈ ఎన్నికల ఫలితాలతో పతనం ప్రారంభమైందన్నారు. గుజరాత్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఓటమికి ఆ పార్టీ స్వయంకృతాపరాధమేనని, గత ఎన్నికల్లో 70కి పైగా స్థానాలు గెలుచుకున్న కాంగ్రెస్, బీజేపీ వైఫల్యాలను ఎండగట్టడంలో విఫలమైన కారణంగా 17 స్థానాలకే పరిమితమైందన్నారు. కాంగ్రెస్ పార్టీలో నాయకత్వ లోపం, ఎంఐఎం, ఆప్ పార్టీల ఓట్ల చీలిక, కమ్యూనిస్టు పార్టీలకు సరైన బలం లేకపోవడం బీజేపీ గుజరాత్‌లో కలిసి వచ్చిన అంశమే కానీ నైతికంగా బీజేపీ ఓటమి పాలైనట్లేనన్నారు. రాష్ట్రంలోని టీఆర్ఎస్ పార్టీ బీఆర్ఎస్ పేరుతో జాతీయ పార్టీగా గుర్తింపు పొందడాన్ని స్వాగతిస్తున్నామని, కేవలం కుర్చీ కోసమే కాకుండా ప్రజా గళాన్ని విప్పేందుకు పార్టీ పనిచేయాలన్నారు,. ఈ సమావేశంలో సాబీర్‌పాషా, బందెల నర్సయ్య, గుత్తుల సత్యనారాయణ, దుర్గారాశి వెంకటేశ్వర్లు, వై.శ్రీనివాసరెడ్డి, సలిగంటి శ్రీనివాస్, దమ్మాలపాటి శేషయ్య, కందుల భాస్కర్, కంచర్ల జమలయ్య, కొమారి హన్మంతరావు, జక్కుల రాములు, విజయ్‌కుమార్‌లు పాల్గొన్నారు.

## విద్యా రంగంపై ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి వీడాలి

### - తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముత్యాల రవీందర్

*మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 10, ప్రభాతవార్త:*

ప్రభుత్వం ఉద్దేశ్య పూర్వకంగానే విద్యారంగ సమస్యల పట్ల నిర్లక్ష్యం వహిస్తుందని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముత్యాల రవీందర్ పేర్కొన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని సంఘ కార్యాలయంలో మండల శాఖ ఆధ్వర్యంలో విద్యా సదస్సును మండలాధ్యక్షులు రాచకొండ ఉపేందర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యను పూర్తిగా ప్రైవేట్‌పరం చేయడానికి కుట్ర చేస్తుందన్నారు. రాష్ట్రంలో 8 సం॥ల కాలంలోనే విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించలేదని, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయడం లేదన్నారు. రాష్ట్రంలో ఉపాధ్యాయ ప్రమోషన్లు నిర్వహించడం లేదని 4 సం॥లుగా బదిలీలు జరపడం లేదని ముఖ్యమంత్రి విద్యాశాఖ వ్యవస్థపై ఏ ఒక్కరోజు కూడా సమావేశం నిర్వహించకపోవడం బాధాకరమన్నారు. మరోవైపు కేంద్ర ప్రభుత్వం నూతన జాతీయ విద్యావిధానం 2020 పేరుతో విద్యలో తిరోగమన విధానాలు ప్రవేశపెడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ రాష్ట్ర మాజీ కార్యదర్శి మైసా శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి కవిత, జిల్లా అధ్యక్షులు చుంచు శ్రీశైలం, ప్రధాన కార్యదర్శి పులిచింతల విష్ణువర్ధన్ రెడ్డి, సోమ గోవర్ధన్, సదానందం, మహమూద్ అలీ, ఐలయ్య, బల్లాష్ట రమేష్, ఉప్పలయ్య, సువర్ణ, సైదులు రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.




## మాజీ ఎమ్మెల్సీ సతీమణి మృతి

### - రాజవర్ధన్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన ఎంపీ కవిత, రాజకీయ నాయకులు

### - వెడవెల్లి వెంకటమ్మ అంతిమ యాత్రలో పాల్గొన్న అభిమానులు

*కురవి, డిసెంబర్ 10, ప్రభాతవార్త:*



రాజకీయ కుటుంబ నేపధ్యం కలిగిన మాజీ శాసన మండలి సభ్యులు వెడవెల్లి వెంకట్ రెడ్డి సతీమణి వెంకటమ్మ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం తెల్లవారు జామున హైద్రాబాద్‌లో వారి గృహములో గుండె పోటుతో మృతి చెందారు. స్వగ్రామమైన సీరోలు మండల కేంద్రంలోని తమ నివాసానికి తీసుకొని ప్రజలకు చివరి చూపు కోసం వెంకటమ్మ మృతదేహాన్ని ఉంచగా ఈ విషయం తెలుసుకున్న మహబూబాబాద్ ఎంపీ కవితతో పాటు, కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి ఇతర ప్రజా సంఘాలు, కుల సంఘాల రాజకీయ ప్రముఖులు సీరోలు గ్రామానికి చేరుకొని మృతదేహానికి నివాళులు అర్పించారు. అనంతరం ఆమె కుమారుడైన బిజెపి రాష్ట్ర కమిటీ సభ్యులు వి. రాజవర్ధన్ రెడ్డితో పాటు మాజీ ఎమ్మెల్సీ వెంకట్ రెడ్డి, కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. అనంతరం జరిగిన వెంకటమ్మ అంతిమ యాత్రలో ప్రజలు పాల్గొని తన అభిమాన నాయకుని సతీమణి ఆఖరి సారిగా చూసి కన్నీరు మున్నీరయ్యారు.



## రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

### - ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్

*మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 10, ప్రభాతవార్త:*

రైతు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ సారధ్యంలో కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేస్తుందని ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ అన్నారు. శనివారం మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డు అనంతారంలో ప్రాధమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డా॥ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి, సహకార సంఘ చైర్మన్ నాయిని రంజిత్, వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ సూదగాని మురళి, పట్టణ యూత్ ఆటో యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు యాళ్ల మురళీధర్ రెడ్డి, సొసైటీ కమిటీ సభ్యులు బూర్ల ప్రభాకర్, రైతు కోఆర్డినేటర్ శేషారెడ్డి, కాంగ్రెస్ నాయకులు జెన్నారెడ్డి మురళీధర్ రెడ్డి, శివశంకర్ రెడ్డి, వార్డు కౌన్సిలర్ కోడి నాగలక్ష్మి శ్రీనివాస్, డా॥ భూక్యా మురళీనాయక్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



## రైతుల పక్షాన నిరంతరం పోరాటాలు

### - అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర కోశాధికారి నందగిరి వెంకటేశ్వర్లు

*మహబూబాబాద్ అగ్రికల్చర్, డిసెంబర్ 10, ప్రభాతవార్త:*

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలపై నిరంతరం పోరాటాల బాట నిర్వహించాలని అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర కోశాధికారి నందగిరి వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని సిపిఐ ఎంఎల్ న్యూడెమొక్రసీ కార్యాలయంలో ఈ నెల 15న తొర్రూరు పట్టణంలో జరిగే ఏఐకెఎంఎస్ సమావేశాలను జయప్రదం చేయాలని కోరుతూ గోడపత్రికలను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలో జరుగుతున్న ఆర్థిక సామాజిక రాజకీయ పరిస్థితులపై చేపట్టిన రైతు కూలీ ఉద్యమాలను సమీక్షించుకొని రైతుల పక్షాన నిరంతరం పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వెంకన్న, కార్యదర్శి సక్రు, పుల్లన్న, బాబు, సాయిలు, ఉపేందర్, పాల్గొన్నారు.



## మద్యం సేవించి వాహనాలను నడపొద్దు

*మరిపెడ, డిసెంబర్ 10, ప్రభాతవార్త:*

వాహనదారులు మద్యం సేవించి వాహనాలను నడిపితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఎస్సై పవన్ అన్నారు. శనివారం మున్సిపాలిటీ కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో ఆయన మాట్లాడుతూ వాహనాలను నడిపేటప్పుడు వాహనానికి సంబంధించిన అన్ని పత్రాలను కలిగి ఉండాలన్నారు. లేనిచో అట్టి వాహనాన్ని సీజ్ చేయడంతో పాటు జరిమానా విధిస్తామన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. వేగం కన్నా ప్రాణం మిన్న అన్నారు. ఆటోలలో పరిమితికి మించిన ప్రయాణీకులను ఎక్కించవద్దన్నారు. మైనర్లు వాహనాలు నడపొద్దన్నారు. ఒకవేళ నడిపినచో అట్టి వాహన యజమానిపై కేసు నమోదు చేస్తామన్నారు. వారి వెంట పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

## సిఐటియు జిల్లా నూతన కమిటీ ఎన్నిక

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, డిసెంబర్ 10, ప్రభాతవార్త:*

సిఐటియు జిల్లా 3వ మహాసభల్లో నూతన జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కుంట ఉపేందర్, ప్రధాన కార్యదర్శిగా





ఆకుల రాజు, కోశాధికారిగా సమ్మెట రాజమౌళి, ఉపాధ్యక్షులు కందునూరి శ్రీనివాస్, పోతుగంటి మల్లయ్య, గుగులోతు సరోజన, సహాయ కార్యదర్శులుగా దుండి వీరన్న, కుమ్మరికుంట్ల నాగన్న, దండెబోయిన శ్రీశైలం, చింత మౌనికలు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ విభజన చట్టంలో పొందుపర్చిన విధంగా బయ్యారంలో ఉక్కు పరిశ్రమ నెలకొల్పాలని, కార్మికులను కట్టుబానిసలుగా మార్చే నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, పెరిగిన ధరలకనుగుణంగా కనీస వేతనాలను అమలు చేయాలన్నారు.

## ఎగ్జిక్యూటివ్ సభ్యుడుగా బలరాంనాయక్

### రాష్ట్ర ప్రదాన కార్యదర్శిగా వెన్నం శ్రీకాంత్ రెడ్డి

*ప్రభాతవార్త ప్రతినిది మహబూబాబాద్*

కాంగ్రెస్ అదిష్టానం ప్రకటించిన జాబితాలో తెంలగాణ ప్రదేశ్ కమిటి





రాజకీయ వ్యవహారాల కమిటి, అదేవిదంగా ఎగ్జిక్యూటివ్ కమిటి సభ్యుడిగా కేంద్ర మాజీ మంత్రి బలరాం నాయక్‌ను నియమించారు. రాష్ట్ర ప్రదాన కార్యదర్శిగా వెన్నం శ్రీకాంత్‌రెడ్డిని నియమిస్తూ శనివారం అదిష్టానం ప్రకటించింది. దీంతో జిల్లాలోని కాంగ్రెస్ కార్యకర్తలు అనందం వ్యక్తంచేశారు. జిల్లాకు సముచితస్థానం కల్పించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

## నూతన జంటను ఆశీర్వదించిన జడ్పీచైర్మన్ పుట్ట మధు దంపతులు

*మంథని - ప్రభాతవార్త*

మంథని ప్రెస్‌క్లబ్ అద్యక్షుడు అంకరి కుమార్-పద్మజ కుమార్తె అనూష-సాయికుమార్‌ల వివాహానిని శనివారం హాజరైన జడ్పీచైర్మన్ పుట్ట మధు, మున్సిపల్‌చైర్‌పర్సన్ పుట్ట శైలజ నూతన దంపతులను ఆశీర్వదించారు. పట్టణంలోని ఎస్ఎల్‌బి ఫంక్షన్‌హాల్‌లో జరిగిన ఈ వివాహ వేడుకలో వారు పాల్గొన్నారు. క్రిస్టియన్ సంప్రదాయంలో జరిగిన ఈ వివాహాంలో పాల్గొని నూతన దంపతులను వివిధ చర్చిల ఫాస్టర్లతో పాటు వారు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ తగరం సుమలత శంకర్‌లాల్, ఎంపిపి కొండ శంకర్, సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్‌తో పాటు మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.



## శక్తి సామర్థ్యాలను ప్రదర్శించినందుకు మైదానం అన్ని విధాలుగా సానుకూలం

### -జిల్లా ఎస్పీ డి ఉదయ్‌కుమార్‌రెడ్డి

ఆదిలాబాద్, ప్రభాతవార్త:

శనివారం, సోమవారం ప్రత్యేకంగా మహిళా అభ్యర్థుల శారీరక దేహదారుడ్య పరీక్షలు నిర్వహిస్తుండగా, మహిళ అభ్యర్థుల కోసం ప్రత్యేకంగా మహిళా సిబ్బంది ద్వారా పర్యవేక్షణ చేస్తూ, ప్రత్యేక ఏర్పాట్లను చేసినట్లు జిల్లా ఎస్పీ డి ఉదయ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. మూడో రోజు మహిళా అభ్యర్థులకు 800 మీటర్ల పరుగు, షాట్ పుట్ లాంగ్ జంప్ లాంటి అంశాలలో పరీక్షలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. శనివారం 873 మహిళా అభ్యర్థులు రావాల్సి ఉండగా 734 మహిళా అభ్యర్థులు హాజరై 482 అభ్యర్థులు అన్ని అంశాల పరీక్షల్లో ఉత్తీర్ణత పొంది తుది పరీక్షకు అర్హత సాధించారని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. మహిళ అభ్యర్థులకు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని మహిళా కానిస్టేబుళ్లు, హెడ్ కానిస్టేబుళ్లు, ఏఎస్సైలు, ఎస్సైలు ప్రత్యేకంగా ఏర్పాటు చేసి బందోబస్తును నిర్వహించినట్లు సోమవారం కూడా ఇదేవిధంగా మహిళా సిబ్బంది ద్వారా పర్యవేక్షణ కార్యక్రమాలు నిర్వహించబడుతాయని తెలిపారు. ఈ రోజు పరీక్షలు నిర్వహించిన వారిలో అడిషనల్ ఎస్పీలు సి సమయ్ జాన్‌రావు, ఏఆర్ అడిషనల్ ఎస్పీ ఆర్ వెంకటేశ్వరనఉల, డీఎస్పీలు ఉమేందర్, ఎస్ ఎస్‌వి వెంకటేశ్వర్‌రావు, ఎస్ ఉపేందర్, సీహెచ్ నగేందర్, జిల్లా సీఐలు, ఆర్‌ఐలు మహిళ ఎస్సైలు,ఎస్సైలు, ఐటీ కోర్, ఫింగర్ ప్రింట్ ట్రాఫిక్, కమ్యూనికేషన్ అధికారులు పాల్గొన్నారు.



## దేశ భవిష్యత్తు తరగతి గదిలోనే ఉంది

### -ఎమ్మెల్యే జోగురామన్న

ఆదిలాబాద్, ప్రభాతవార్త:

దేశ భవిష్యత్తు తరగతి గదిలోనే ఉందని, విద్యార్థి దశ నుంచే విద్యార్థులు నూతన ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టేలా మేధస్సుకు పదును పెట్టాలని ఎమ్మెల్యే జోగురామన్న సూచించారు. జిల్లా కేంద్రంలోని కాన్వెంట్



హై స్కూల్‌లో జరుగుతున్న యాభైవ జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన ముగింపు కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా విద్యార్థులు ఎమ్మెల్యేకు సాదరంగా స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసి కార్యక్రమంలో అతిథులు వారికి దిశా నిర్దేశం చేశారు. గత మూడు రోజులుగా కొనసాగుతున్న సైన్స్‌ఫేర్‌లో భాగంగా దా దాపు ఆరు వందల మంది విద్యార్థులు పాల్గొని తమ ప్రయోగాలను ప్రదర్శనలో ఉంచారు. ఈమేరకు ఎమ్మెల్యే జోగురామన్న మాట్లాడుతూ సైన్స్ పట్ల విద్యార్థి దశ నుంచే ఆసక్తి పెంపొందించుకొని నూతన ఆవిష్కర ణలకు శ్రీకారం చుట్టాలన్నారు. దేశ భవిత తరగతి గదిలోనే ఉందన్న ఆయన విద్యార్థులు కష్టపడి చదువుతూ ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాం క్షించారు. ఈకార్యక్రమంలో డీఈఓ ప్రణిత, డీఎస్ఓ రఘురమణ పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామివారిని దర్శించుకున్న బోథ్ ఎమ్మెల్యే

ఆదిలాబాద్, ప్రభాతవార్త:

భరంపూర్ కొండపైన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారిని బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు దర్శించుకున్నారు. శనివారం తలమడుగు మండలంలోని భరంపూర్ గ్రామ శివారులో గల కొండపై వెలసిన శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్ని దానాలకన్న అన్నదాన గొప్పదని స్వామివారి ఆలయంలో ఈ రోజు అన్నదానం పెట్టడం నాకు ఎంతో సంతోషంగా ఉందని ఎమ్మెల్యే అన్నారు. దేవాలయ అభివృద్ధికి నావంతుగా ఎల్లప్పుడు కృషి చేస్తూనే ఉంటానన్నారు. ఈకార్యక్రమంలో మండల కన్వీనర్ తోట వెంకటేష్, బోథ్ అధికార ప్రతినిధి మొట్టే కిరణ్‌కుమార్, నాయకులు శ్రీనివాసరెడ్డి, అబ్దుల్లా, సునీతారెడ్డి, ఎంపీటీసీ చంటి, ప్రకాష్, గంగాధర్, శాస్త్రీ, మల్లేష్, సత్యనారాయణ, జాదవ్, మహేష్, గజానంద్, మున్న, స్వామి, వినోద్ పాల్గొన్నారు,.



## డాక్టర్ ఎల్చల దత్తాత్రేయకు జన్మదిన శుభాకాంక్షలు

ఆదిలాబాద్, ప్రభాతవార్త:

విద్యార్థుల, యువకుల, నిరుద్యోగుల, కార్మికుల, కర్షకుల, మహిళల హక్కులకై నిరంతరం పోరాడుతున్న యువనేత, తెలంగాణ రాష్ట్ర మలిదశ



ఉద్యమానికి ఓయూ కేంద్రంగా నాయకత్వం వహించి విద్యార్థి చైతన్య రథసారథి, యంగ్ అండ్ డైనమిక్ లీడర్ ఆదిలాబాద్ ముద్దుబిడ్డ యువ నేత ఓయూ జేఏసీ అధ్యక్షులు డాక్టర్ ఎల్చల దత్తాత్రేయ ఉన్నత విద్యావంతుడు టీవీ డిబెట్స్ స్పెషల్ ఆయన నిరంతరం పోరాటం వల్ల నేడు ఎన్నో ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి నోటిపికేషన్లు విడుదలవుతున్నాయి. దత్తాత్రేయ స్నేహితులు ఉద్యోగులు ప్రజాప్రతినిధులు రాష్ట్ర వ్యాప్తంగా జన్మదిన శుభాకాంక్షలను సోషల్ మీడియాలలో హోరెత్తించారు. పలు సంఘాల వారు యువకులు విద్యార్థులు పలువురు ఆయన జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.

## ఘనంగా జాతీయ మానవ హక్కుల దినోత్సవం

సిరికొండ, ప్రభాతవార్త:

మండలంలోని పొన్న గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో జాతీయ మానవ హక్కుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ఎన్‌హెచ్‌ఆర్‌సీ జిల్లా అధ్యక్షులు అత్తి సంజీవ్ ముఖ్యఅతిథిగా హాజర



య్యారు. ఈ సమావేశంలో పిల్లలు, మహిళలు హక్కుల గురించి ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలను నడపొద్దు

మరిపెడ, డిసెంబర్ 10, ప్రభాతవార్త:

వాహనదారులు మద్యం సేవించి వాహనాలను నడిపితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఎస్సై పవన్ అన్నారు. శనివారం మున్సిపాలిటీ కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో ఆయన మాట్లాడుతూ వాహనాలను నడిపేటప్పుడు వాహనానికి సంబంధించిన అన్ని పత్రాలను కలిగి ఉండాలన్నారు. లేనిచో అట్టి వాహనాన్ని సీజ్ చేయడంతో పాటు జరిమానా విధిస్తామన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. వేగం కన్నా ప్రాణం మిన్న అన్నారు. ఆటోలలో పరిమితికి మించిన ప్రయాణీకులను ఎక్కించవద్దన్నారు. మైనర్లు వాహనాలు

# తొర్రూరు వార్త

## డిసిసి అధ్యక్షులుగా భరత్‌చందర్‌రెడ్డి నియామకం పట్ల హర్షం

నెల్లికుదురు, డిసెంబర్ 10, ప్రభాతవార్త

మహబూబాబాద్ జిల్లా కాంగ్రేస్ పార్టీ ( డిసిసి ) అధ్యక్షులుగా 2వ సారి ఏఐసిసి భరత్‌చందర్‌రెడ్డిని నియామకం చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు నెల్లికుదురు పిఎసిఎస్ డైరెక్టర్ గుగులోతు బాలాజీ నాయక్ తెలిపారు. శనివారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ.... కాంగ్రేస్ పార్టీ బలోపేతం కోసం నిత్యం ప్రజల మద్యలో ఉంటూ పార్టీకోసం తీవ్ర కృషిచేస్తున్న జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డికి 2వ సారి జిల్లా అధ్యక్షులు నియామకం కావడంతో పాటు, యువనాయకులు వెన్నం శ్రీకాంత్‌రెడ్డికి పిసిసి కమిటీ ప్రధాన కార్యదర్శిగా నియామకం చేయడంతో



జిల్లాలో కాంగ్రేస్‌పార్టీకి పూర్వ వైభవం రానుంది,రానున్న ఎన్నికల్లో కాంగ్రేస్ పార్టీ తిరుగులేని శక్తిగా అవతరించనునందన్నారు.

## బండిసంజయ్ పాదయాత్ర విజయవంతం కావడంతో అభినందనలు తెలిపిన నిర్మల్ బిజెపి నాయకులు

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :

బండి సంజయ్ 5వ విడత ప్రజాసంగ్రామ యాత్ర విజయవంతం కావడంతో భారతీయ జనతాపార్టీ నాయకులు, యాత్ర ప్రముఖ్ గంగిడి మనోహర్‌రెడ్డిని, నిర్మల్ నియోజకవర్గ పాదయాత్ర ఇంచార్జిగా ఉన్న పెద్లోళ్ల గంగారెడ్డిలను బండి సంజయ్ శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్బంగా నియోజకవర్గ నాయకులకు, కార్యకర్తలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు పడకంటి రమాదేవి, పార్లమెంట్ కన్వీనర్ అయ్యన్నగారి భూమయ్య, పెద్దపల్లి ఇంచార్జి రావుల రాంనాథ్, జిల్లా ప్రధాన కార్యదర్శులు మెడిసెమ్మ రాజు, సామరాజేశ్వర్‌రెడ్డి, నాయకులు డాక్టర్ మల్లికార్జున్ రెడ్డి, అంజికుమార్‌రెడ్డి, అప్పాల గణేష్ చక్రవర్తి, నాయుడి మురళీలను అభినందించడం జరిగింది.

## హిమచల్‌లో కాంగ్రెస్ ఏర్పాటుపై హర్షం

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :

పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో హిమచల్ ప్రదేశ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటుపై రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు బెజ్జారపు శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేశారు. శనివారం ఆయన మాట్లాడుతూ తెలంగాణాలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేసి తెలంగాణ ప్రజలకు, రైతులకు అండగా ఉంటుందని తెలిపారు. త్వరలోనే రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి జువ్వాడి నర్సింగరావుల ఆధ్వర్యంలో నియోజకవర్గంలో పర్యటన చేయనున్నట్లు తెలిపారు. హిమచల్ ప్రదేశ్ మాదిరిగానే తెలంగాణలో కూడా రాబోయే ఎన్నికలోల కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దుర్గం శేఖర్, అందే మారుతి, అబ్దుల్ హఫీజ్, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కాంగ్రెస్ నూతన అధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలిపిన మండల కాంగ్రెస్ నేతలు

తంగళపల్లి, ప్రభాతవార్త :

రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా నియమితులైన ఆది శ్రీనివాస్‌ను తంగళపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జలగం ప్రవీణ్ ఆధ్వర్యంలో నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఆది శ్రీనివాస్‌ను జిల్లా అధ్యక్షులుగా నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి లింగాల భూపతి, తంగళపల్లి సిటి కాంగ్రెస్ అధ్యక్షులు నేరెళ్ల నరసింగం, జిల్లా సోషల్ మీడియా అధ్యక్షులు గడ్డం మధుకర్, మండల కిసాన్ అధ్యక్షులు పొన్నాల పర్శరాం, జిల్లా యువజన ప్రధాన కార్యదర్శి మునిగెల రాజు, మండల ఉపాధ్యక్షుడు శ్రీకాంత్‌గౌడ్, పాల్గొన్నారు.

# తిమ్మాపూర్ మండల సర్వసభ్య సమావేశం

**తిమ్మాపూర్, ప్రభాత వార్త:**

తిమ్మాపూర్ మండల స్థానిక ప్రజా ప్రతినిధుల సర్వసభ్య సమావేశం ఎంపిడివో కార్యాలయంలో శనివారం తిమ్మాపూర్ ఎంపిపి కేతిరెడ్డి వనిత అధ్యక్షతన ఈ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం ప్రారంభమైన కొద్దిసేపటికి ఎంపిటిసి కొత్త తిరుపతి రెడ్డి మాట్లాడుతూ.... ఇటీవల వచ్చునూర్ గ్రామంలో అభివృద్ధి పనుల శంఖుస్థాపన, ప్రారంభోత్సవ శిలాఫలకంలో ప్రోటోకాల్ ప్రకారం ఎంపిటిసి పేరు లేకపోవడంపై ప్రశ్నించారు. అనంతరం మండలంలోని ఆయా గ్రామాల ఎంపిటిసి పై ప్రశ్నించారు. అనంతరం మండంలోని ఆయా గ్రామాల ఎంపిటిసి లందరూ సమావేశాన్ని బహిష్కరించి, ఎంపిడివో కార్యాలయం ముందుబైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. వెంటనే ఎంపిపి కేతిరెడ్డి వనిత ఆదేశానుసారం ఎంపిడివో రవీందర్ రెడ్డి, సర్పంచులు ఇనుకొండ జితేందర్ రెడ్డి, బోయిని కొమురయ్య, రావుల రమేష్‌తో పాటు సర్పంచులు, అధికారులు వెళ్ళి ఎంపిటిసిలతో చర్చలు జరిపి ప్రోటోకాల్ ప్రకారం ఎంపిటిసిలు సమావేశంలో పాల్గొన్న అనంతరం సమావేశం మళ్ళీ ప్రారంభమైంది. ఈ సమావేశంలో రేణికుంట సర్పంచ్ బోయిని కొమురయ్య మాట్లాడుతూ.... గ్రామాలలో ఉత్పన్నమైన అనేక సమస్యలను పరిష్కరించడానికి సమావేశం ఏర్పాటు చేస్తే కొన్ని విభాగాల సంబంధిత అధికారులు సమావేశానికి రాకపోవడం, గైర్హాజర్ కావడంతో మా సమస్యల ప్రశ్నలకు సమాధానం ఎవరు చెప్పాలని నిలదీశారు. దీనితో వెంటనే ఎంపిపి కేతిరెడ్డి వనిత జోక్యం చేసుకుని విభాగాల సంబంధిత అధికారులు రాకపోవడంపై వివరణ తీసుకుని ఇక ముందు సంబంధిత అధికారులు అందరూ సమావేశంలో పాల్గొనే విధంగా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో తిమ్మాపూర్ ఎంపిపి కేతిరెడ్డి వనిత, ఎంపిడివో రవీందర్ రెడ్డి, సర్పంచులు ఇనుకొండ జితేందర్ రెడ్డి, బోయిని కొమురయ్య, రావుల రమేష్, వై. వెంకటేశ్వర్ రావు, మేడి అంజయ్య, మీసాల అంజయ్య, జక్కాని శ్రీవాణి, రెడ్డి త్రివేణి, ఉమారాణి, ఎంపిటిసిలు కొత్త తిరుపతి రెడ్డి, కొమురయ్యలతో పాటు ఆయా గ్రామా సర్పంచులు, ఎంపిటిసిలు, సంబంధిత శాఖల అధికారులు స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాజ్యాంగ విలువలకు లోబడి పనిచేయాలి

**-- మానవ హక్కుల వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ తిరుపతయ్య**

**జమ్మికుంట, ప్రభాత వార్త:**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాజ్యాంగ విలువలకు లోబడి పని చేయాలని మానవ హక్కుల వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ తిరుపతయ్య అన్నారు. అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకుని జమ్మికుంటలోని చాణక్య డిగ్రీ కాలేజీలో శనివారం దేశంలో మానవ హక్కుల స్థితిగతులపై సదస్సు నిర్వహించారు. నగర పౌరులు, విద్యార్థిని, విద్యార్థులు 200 మంది పాల్గొన్నారు. మానవ హక్కుల వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ తిరుపతయ్య మాట్లాడుతూ.... కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాజ్యాంగాన్ని పాలన సాగిస్తున్నామని రాజ్యాంగం హామీ ఇచ్చిన సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధంగా పాలన సాగిస్తున్నాయని అన్నారు. పౌరులందరూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను రాజ్యాంగ విలువలకు లోబడి, పౌరుల హక్కులను గౌరవిస్తూ పనిచేసే విధంగా పాలన సాగించాలని, ఒత్తిడి పెంచాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ నుండి వచ్చిన మానవ హక్కుల వేదిక నాయకులు గుంటి సామ్రాజ్యం, చంద్రమోహన్, బిసి సంఘం నాయకులు వొల్లాల శ్రీనివాస్, హరిబాబు, చాణిక్య డిగ్రీ కాలేజ్ కరస్పాండెంట్ రవీందర్ లు పాల్గొన్నారు.




## త్వరలోనే కొండగట్టుకు ముఖ్యమంత్రి కేసీఆర్ పర్యటన

**మల్యాల, ప్రభాత వార్త:**

ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ అభివృద్ధికి జగిత్యాల సభలో ముఖ్యమంత్రి కేసీఆర్ రూ. 100 కోట్ల నిధులు ప్రకటించడం పట్ల కృతజ్ఞతగా శనివారం ఎమ్మెల్సీ కవితను మర్యాదపూర్వకంగా చొప్పదండి రవిశంకర్ జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తో పాటు కొండగట్టు ఆలయ అర్చకులు కలిసి శ్రీ స్వామివారి ప్రసాదాలను అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ.... త్వరలోనే ముఖ్యమంత్రి కేసీఆర్ కొండగట్టు పర్యటన ఉంటుందని ఆలయంలో మాస్టర్ ప్లాన్ ద్వారా అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఆలయ ఫౌండర్ ట్రస్ట్ చైర్మన్ మారుతి, అర్చకులు జితేంద్ర ప్రసాద్, చిరంజీవి పాల్గొన్నారు.



## సర్దార్ రవీందర్ సింగ్‌కు శుభాకాంక్షలు తెలిపిన మైనార్టీ నాయకులు

**జమ్మికుంట, ప్రభాత వార్త:**

తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ చైర్మన్ గా సర్దార్ రవీందర్ సింగ్‌ని నియమించినందుకు శనివారం జడ్‌పి కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ శుకురోద్దీన్ ఆధ్వర్యంలో మైనార్టీ నాయకులు సర్దార్ రవీందర్ సింగ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..... తెలంగాణ రాష్ట్రంలో నిఖార్సు అయినా ఉద్యమకారులను గుర్తించి పదవులు కట్టబెట్టినందుకు తెలంగాణ రాష్ట్ర సిఎం కేసీఆర్‌కి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు మహమ్మద్ భాషీర్ భాయ్, మొహమ్మద్ అంకూస్, మొహమ్మద్ షఫీ, నోమాన్ తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ చైర్మన్ సర్దార్ సింగ్‌కు సన్మానం

**-- మన్నెంపల్లి ఉప సర్పంచ్ పొన్నం అనిల్ గౌడ్**

**తిమ్మాపూర్, ప్రభాత వార్త:**

తెలంగాణ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ చైర్మన్‌గా నియమితులైన కరీంనగర్ జిల్లా మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్‌ను కార్యాలయంలో బిఆర్ఎస్ రాష్ట్ర సమితి సీనియర్ నాయకులు, మన్నెంపల్లి ఉప సర్పంచ్ పొన్నం అనిల్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా యువజన నాయకులు సాదవేణి వినయ్‌లు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. రవీందర్ సింగ్‌కి పౌర సరఫరాల సంస్థ చైర్మన్‌గా బాధ్యతలు ఇచ్చిన సిఎం కేసీఆర్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.






## మృతురాలి కుటుంబానికి బియ్యం

**గూడూరు, డిసెంబర్ 10, ప్రభాతవార్త**

మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన నిరుపేద సుశీల ఇటీవల మృతి చెందగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నూనావత్ రమేష్‌నాయక్ ఆధ్వర్యంలో శనివారం ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా గ్రామపార్టీ ఆధ్వర్యంలో కి ్వంటా బియ్యాన్ని అందజేసారు. కార్యక్రమంలో ఆ గ్రామ సర్పంచ్ పూనెం యాకయ్య, సమ్మెట శ్రీను, బాలునాయక్, గోపగాని యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



## యాదవహక్కుల పోరాట సమితి పాదయాత్రను విజయవంతం చేయాలి

**రఘునాథపల్లి, డిసెంబరు10 ప్రభాతవార్త :**

జనగామ జిల్లా యశ్వంతాపూర్‌లోని ఎల్లమ్మ గుడినుంచి పెంబర్తి రోడ్డు వరకు జరిగే యాదవ హక్కుల పోరాట సమితి మహాపాదయాత్రను విజయవంతం చేయాలని యాదవహక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు తాటికొండ వెంకటేష్ యాదవ్ అన్నారు. శనివారం మండలకేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ 50సంవత్సరాలు నిండిన ప్రతీ యాదవులకు పెన్షన్ అందించాలని, అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో యాదవ కార్పోరేషన్ ఏర్పాటుచేసి యాదవులను ఆర్థికంగా ఆదుకోవాలని ఆయన డిమాండ్‌చేశారు. యాదవులకు గొర్రెలపంపిణీకి అర్హులైన వారందరికి బ్యాంకుల్లో జమచేయాలని అన్నారు. ఈ పాదయాత్రకు జాతీయ అధ్యక్షుడు మేకల రాములు యాదవ్ పాల్గొంటారని ఆయన తెలిపారు. సమావేశంలో తోటకూరి రమేష్, కావటి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



## పల్లాకు శుభాకాంక్షలు తెలిపిన వారాల

**రఘునాథపల్లి, డిసెంబరు10 ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్ర రైతుబంధు సమితి అధ్యక్షులుగా ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి పదవికాలాన్ని మరో రెండుసంవత్సరాల కాలంపాటు పొడిగిస్తూ సీఎం కేసీఆర్ ఇటీవల నిర్ణయం తీసుకున్న శుభసందర్భంగా హైదరాబాద్‌లోని ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డిని బీఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షుడు వారాల రమేష్‌యాదవ్ శనివారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియచేశారు. రాష్ట్ర రైతుబంధు సమితి అధ్యక్షులుగా పల్లా రాజేశ్వర్‌రెడ్డి పదవి కాలాన్ని మరో రెండు సంవత్సరాలు పొడిగించినందుకు సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.



# కొత్తగూడ బాధ్యులపై చర్యలు తీసుకుంటాం

## ఆసుపత్రిలో జరిగిన సంఘటనపై స్పందించిన జిల్లా కలెక్టర్ కె. శశాంక



**మహబూబాబాద్, ప్రభాతవార్త:** జిల్లాలోని కొత్తగూడ ఆసుపత్రిలో జరిగిన మృతి సంఘటనపై తప్పనిసరిగా విచారణ జరిపిస్తామని జిల్లా కలెక్టర్ కె. శశాంక తెలిపారు. శనివారం కొత్తగూడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరిగిన సంఘటనపై స్పందిస్తూ తక్షణమే పూర్తి వివరాలను అందచేయాలని జిల్లా వైద్యాధికారి హరీష్ రాజ్‌ను ఆదేశించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో చిన్నబోయిన లచ్చమ్మ (72) భర్త ముత్తయ్య కొత్తగూడ మండలానికి చెందిన లచ్చమ్మ అనారోగ్యం రీత్యా ఛాతిలో నొప్పి రావడం వలన కొత్తగూడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రావడం జరిగిందన్నారు. వైద్యుల సలహాలతో స్టాఫ్ నర్సులు ప్రథమ చికిత్స చేసి పెద్దాసుపత్రికి పంపే క్రమంలో చనిపోవడం జరిగిందని వైద్యులు వివరించినట్లు తెలిపారు. జిల్లా ఉపవైద్యాధికారి అంబరీష కొత్తగూడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చేరుకొని జరిగిన విధానం తెలుసుకొని మృతురాలి కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పటం జరిగిందన్నారు. ఇటువంటి సంఘటన పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకుంటామన్నారు.

# ఉపాధ్యాయులను నియమించాలని విద్యార్థుల ఆందోళన

## మల్లారంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల రాస్తారోకో

## గంటపాటు స్థంభించిన రవాణా సేవలు

## ఎస్ఐ సత్యనారాయణ హమీతో ఆందోళన విరమించిన విద్యార్థులు

**మల్హర్‌రావు, డిసెంబర్ 10, ప్రభాతవార్త** ఉపాధ్యాయులను నియమించాలని కోరుతూ విద్యార్థులు శనివారం మండలంలోని మల్లారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులు గ్రామంలోని ప్రధాన కూడలిలో ఆందోళనకు దిగారు. గ్రామంలోని ప్రధాన కూడలి వద్ద రాస్తారోకో చేపట్టారు. వీవాంట్ టీచర్స్ అంటూ నినాదాలు చేస్తూ ప్లకార్డ్స్ పట్టుకొని రోడ్డుపై బైఠాయించి గంట పాటు నిరసన వ్యక్తం చేశారు. దీంతో ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపోయాయి. ఈసందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ..గణితశాస్త్రం, ఆంగ్ల బోధన ఉపాధ్యాయుల నియమాకాలు వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులు లేక చదువులో పూర్తిగా వెనుకబడి పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. 110మంది విద్యార్థులు ఉన్న మల్లారం జెడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యాసంవత్సరం ప్రారంభం నుంచి ఆంగ్ల ఉపాధ్యాయుని నియామకం పూర్తిగా లేదని విద్యా సంవత్సరం మధ్యలో డిప్యూటేషన్ కాన్సిల్ అయ్యి మళ్లీ ఇతర ప్రాంతానికి వెళుతున్నట్లు తెలియడంతో తమ భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారనుందని విద్యార్థులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమమైన విద్య లభిస్తుందని ఆశించిన తమకు బోధన లేకపోవడంతో విద్యకు దూరం కావలిసిన దుస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు ఆలస్యం చేయకుండా తగిన చర్యలు తీసుకొని ఉపాధ్యాయుల నియామకాలు వెంటనే చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. విషయం తెలుసుకున్న కొయ్యూరు ఎస్ఐ తనుగుల సత్యనారాయణ సంఘటన స్థలానికి చేరుకొని ఉన్నతాధికారులతో మాట్లాడారు. వారం రోజుల్లో తాత్కలిక ఉపాధ్యాయుల నియామకం చేపడతామని ఉన్నతాధికారులు తెలియజేయడంతో ఆందోళన విరమించారు. కార్యక్రమంలో విద్యార్థులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.





# అనతి కాలంలోనే కాంగ్రెస్‌లో రాష్ట్ర స్థాయి నేతగా ఎదిగిన వెన్నం

## టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా శ్రీకాంత్ రెడ్డి



**మహబూబాబాద్ రూరల్, ప్రభాతవార్త:** అఖిల భారత కాంగ్రెస్ కమిటీ టిపిసిసి రాష్ట్ర కమిటీని శనివారం ప్రకటించగా అందులో మహబూబాబాద్ జిల్లాలోని రెడ్యాల గ్రామ సర్పంచ్ వెన్నం శ్రీకాంత్ రెడ్డిని టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ప్రకటించారు. అనతి కాలంలోనే బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరి తన రాజకీయ ప్రస్థానంలో భాగంగా రాష్ట్ర పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి సహకారంతో ఈ పదవి రావడం జరిగిందని పలువురు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకంతో టిపిసిసి ప్రధాన కార్యదర్శిగా నియమించిన రాష్ట్ర అధ్యక్షులు రేవంత్ రెడ్డి, శాసనసభ పక్షనేత భట్టి విక్రమార్క, మాజీ మంత్రి పోరిక బలరాం నాయక్, వేము నరేందర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు భరత్‌చందర్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానన్నారు.

# ప్రైవేట్ పనులకు గ్రామపంచాయతీ ట్రాక్టర్




**జఫర్‌గడ్ డిసెంబరు10 ప్రభాతవార్త :** జఫర్‌గడ్ మండలంలోని కొనాయిచలం గ్రామపంచాయతీకి చెందిన ట్రాక్టర్‌ను ప్రైవేటు పనులకు వాడుకుంటున్నారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. శనివారం కోనాయిచలం గ్రామంలో గల ప్రైవేటు కాంట్రాక్టర్ కమ్యునిటీ హాల్‌కు గ్రామపంచాయతీకి చెందిన ట్రాక్టర్‌తో మొరం తోలుతున్నారని అన్నారు. గ్రామంలో వారానికి ఒక్కసారి సైతం ఈ ట్రాక్టర్ చెత్త తీసుక వెళ్లడానికి రాదని కానీ ప్రైవేటు పనులకు ఎలా వాడుకుంటున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరారు. కాగా, ఈవిషయమై గ్రామసర్పంచ్‌ను వివరణ కోరగా ప్రైవేటు పనులకు వాడుకోలేదని, నర్సరీకి మట్టితోలడం జరిగిందని తెలిపారు.

# నగరంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన పోలీస్ కమిషనర్

## లా అండ్ ఆర్డర్‌లో అప్రమత్తంగా ఉండాలి

## పోలీసులపై ప్రజల్లో నమ్మకాన్ని కలిగించాలి

## వరంగల్ పోలీస్ కమిషనర్ ఏ.వి.రంగనాథ్



**వరంగల్ క్రైమ్, డిసెంబర్ 10, ప్రభాతవార్త :** వరంగల్ పోలీస్ కమీషనర్‌గా బాధ్యతలు చేపట్టిన అనంతరం వరంగల్ పోలీస్ కమిషనర్ ఏ.వి రంగనాథ్ శుక్రవారం వరంగల్ నగరంలో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. సామంత్రం 5 గంటల నుండి 8 గంటల వరకు వాహన తనిఖీలు నిర్వహించాల్సిందిగా పోలీస్ అధికారులకు పోలీస్ కమీషనర్ కమిషనర్ ఆదేశాలు జారీచేసారు. నగరంలో పోలీసులు వాహన తనిఖీలు చేస్తున్న తీరుపై తెలుసుకునేందుకు వరంగల్ పోలీసు కమిషనర్ వరంగల్ నగరంలో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. తనిఖీలో బాగంగా పోలీస్‌కమిషనర్ మామునూర్ పోలీసు స్టేషన్‌తో పాటు వరంగల్ రైల్వే స్టేషన్ తెలంగాణ జంక్షన్లతో పాటు పోలీసు అధికారులు వాహన తనిఖీలు నిర్వహిస్తున్న తీరును క్షేత్ర స్థాయిలో పరిశిలించారు. తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసు అధికారులను పోలీసు కమిషనర్ అడిగి తెలుసుకుని వారు నిర్వహించిన తనిఖీలను పోలీసు కమిషనర్ ట్యాబ్‌లో వివరాలను పరిశీలించారు. ఈ సందర్బంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో చోరికి గురైన వాహనాలను గుర్తించేలా వాహన తనిఖీలు నిర్వహించాలని ఇకపై వాహన తనిఖీలు ప్రధాన రోడ్డు మార్గంలో కాకుండా ఇతర మార్గాల్లో కూడా తనిఖీలు నిర్వహించాలని ఈ తనిఖీల ద్వారా ప్రజల్లో పోలీసులపై ప్రజలకు నమ్మకం కలగడంతో పాటు నేరాలను నియంత్రించ గలుగుతాయని తెలిపారు. ఈ తనిఖీల్లో వరంగల్ ఎసిపి కలకోట గిరికుమార్ ఇంతేజార్ ఇన్సెపెక్టర్ మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# కోటగుళ్లలో న్యూజిలాండ్ దేశస్థుల సందడి..

## ఆలయంలోని గోమాతలకు ప్రత్యేక పూజలు





**గణపురం, డిసెంబర్ 10, ప్రభాతవార్త** మండలకేంద్రంలోని కాకతీయుల కళా క్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లను శనివారం న్యూజిలాండ్‌కు చెందిన ఎలిసన్, మైకేల్‌లు సందర్శించారు. మొదట ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ విశేషాలను అడిగి తెలుసుకున్నారు. గోశాలలోని గోమాతలకు పూజలు నిర్వహించి పండ్లను అందజేశారు. ఆలయ శిల్పసంపద అద్భుతంగా ఉందని ఫోటోలు, వీడియోలను చిత్రీకరించుకున్నారు. ఈసందర్భంగా ఆలయ అర్చకులు నరేష్ వారిని ఘనంగా సన్మానించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. వారివెంట మారగాని సదానందం గౌడ్, ముంజాల తిరుపతి గౌడ్, మచ్చిక ప్రశాంత్ హరిత, హరి, శిరీష తదితరులు ఉన్నారు.